
94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21




# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

'రాజధాని వార్తలు' పత్రికలో
ప్రకటన కొరకు సంప్రదించండి
వై.రాజశేఖర్
ఫోన్ : 98480 89624,
9440662699
మంగళగిరి, గుంటూరు,
విజయవాడ

అమరావతి సంపుటి : 4 సంచిక : 40, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 8 - ఆదివారం 14 జూలై, 2019

Amaravati Volume : 4 Issue : 40, Pages 4, Rate : 2.00 ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY Monday 8 - Sunday 14 July, 2019

వివరాలు2లో...



100% ఫీజు రీయింబర్స్

వివరాలు3లో...



కపిల్ దేవ్‌గా రణ్‌వీర్ సింగ్..

వివరాలు3లో...



కష్టాలు దాటుకుని.. సివిల్స్ ర్యాంకు సాధించి

వివరాలు4లో...



మేమంతా నీ వెంటే..

# ఏపీకి మళ్లీ మొండిచెయ్యి

- హామీల ఊసులేదు.. హోదా పట్టలేదు
- మత్స్యరంగానికి ఊతం
- పెట్టుబడి లేని వ్యవసాయానికి ప్రోత్సాహం



**రాజధాని డెస్క్, అమరావతి :** కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లోనూ రాష్ట్రానికి మొండిచెయ్యి చూపింది. రొటీన్‌గా మిగతా రాష్ట్రాలకు ఇచ్చినట్టే ఆంధ్రప్రదేశ్‌కూ కేటాయింపులు జరిపిందే తప్ప.... ప్రత్యేకంగా ఇచ్చిందంటూ ఏమీ లేదు. ప్రత్యేక హోదా సహా రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీల్ని, విభజన చట్టంలోని అంశాల్ని అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఇటీవల దిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరడంతో పాటు, అసెంబ్లీ తీర్మానం కూడా చేసింది. కానీ వాటి గురించి బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావనా లేదు. ఈశాన్య రాష్ట్రాల్లోని పరిశ్రమల ఉత్పత్తులపై వసూలు చేసే జీఎస్టీని తిరిగి వారికి చెల్లించేందుకు, జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లకు ప్రత్యేక హోదా రాష్ట్రాల ప్యాకేజీలో ప్రత్యేకంగా నిధులు కేటాయించిన కేంద్రం ఆంధ్రప్రదేశ్‌ను మాత్రం పూర్తిగా విస్మరించింది. దుగరాజపట్నం పోర్టు, విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టులు, కడప ఉక్కు కర్మాగారం వంటి అంశాల్ని ప్రస్తావించలేదు. రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం ఇంత వరకు రూ. 1500 కోట్లు మాత్రం ఇచ్చింది. మరో రూ.వెయ్యి కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పినా బడ్జెట్‌లో రాజధానికి ఒక్క రూపాయి కేటాయించలేదు.

**మెట్రో ఆశలు ఫలించేనా?**

ఏ రాష్ట్రానికి ఎంత అన్న స్పష్టత లేనప్పటికీ.. గత ఏడాదితో పోల్చితే ఈ దఫా బడ్జెట్‌లో మెట్రో ప్రాజెక్టులకు కేంద్రం రూ. 2,849 కోట్లు అదనంగా కేటాయించింది. విజయవాడ, విశాఖపట్నంలలో మెట్రో రైలు ప్రాజెక్టులపై ఇంతకు ముందు పంపిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను కేంద్రం వెనక్కి పంపింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుని తొలుత 26 కిలో మీటర్లలో ప్రతిపాదించారు. ఇప్పుడు విస్తీర్ణాన్ని భారీగా 66 కిలో మీటర్లకు పెంచుతూ లైట్ మెట్రోకు మరోసారి సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేస్తున్నారు. తాజా అంచనాలతో రూపొందించే ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతో మరోసారి కేంద్రానికి పంపనున్నారు. ప్రభుత్వ ప్రయివేట్ భాగస్వామ్యం(పీపీపీ)తో విశాఖలో 42 కిలో మీటర్ల పొడవునా మెట్రో రైలు ప్రాజెక్టు కోసం నిర్మాణ సంస్థను ఖరారు చేయాలి. కేంద్ర ప్రభుత్వ విధానం మేరకు సంయుక్త భాగస్వామ్య మోడల్‌లో రూ. 8,300 కోట్ల అంచనాలతో మెట్రోను ప్రతిపాదించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 4,200 కోట్లు, మిగతా మొత్తాన్ని ప్రయివేట్ సంస్థ సమకూర్చనుంది. విశాఖ మెట్రో ప్రతిపాదనలను కేంద్రం ఆమోదిస్తే రాష్ట్రానికి రూ. 420 కోట్ల (పది శాతం) సాయం అందుతుంది.

**ప్రతిపాదనలు ఆమోదిస్తే విమానాల జోరు**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన విమానాశ్రయాలతోపాటు అంతర్జాతీయ విమాన సర్వీసులకూ ఉడాన్ పథకాన్ని వర్తింపజేయాలన్న ప్రతిపాదనలను కేంద్రం ఆమోదిస్తే ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలు వేస్తున్న రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుంది. ఉడాన్ పథకంలో కడప నుంచి విజయవాడ, హైదరాబాద్, చెన్నై మధ్య విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి. లోటు భర్తీ నిధి (వీజీఎఫ్) కింద విమానయాన సంస్థలకు చెల్లిస్తున్న మొత్తంలో కేంద్రం 80 శాతం, మిగతా 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతున్నాయి. ఉడాన్ పథకంలో కర్నూలు-విజయవాడ మధ్య

- మిగతా 2 లో

## కేంద్ర బడ్జెట్‌లో అంశాలు...

- గ్రామాల్లో పట్టణాన్ని మించే సదుపాయాల అమలు.
- రైతులకి ఏటా 6000 రూపాలయ నగదు సాయం.
- ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం.
- దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలకూ విద్యుత్ సౌకర్యం.
- మారుమూల ప్రాంత గ్రామాలకూ బస్సులు.
- 2022 నాటికి ప్రతి ఒక్కరికి ఇల్లు ఏర్పాటు.
- దేశవ్యాప్తంగా అత్యంత వెనుకబడిన 150 జిల్లాలపై ప్రత్యేక దృష్టి.
- దేశంలో ప్రస్తుతం 21 ఎయిమ్స్, త్వరలోనే హర్యానాలో 22వ ఎయిమ్స్.
- అంగన్‌వాడీ టీచర్ల జీతం 50 శాతం పెంపు.
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.
- ఈఎస్ఐ పరిధి 15 వేల నుంచి 21 వేలకు పెంపు.
- 143 కోట్ల ఎల్‌ఈడి బల్బుల పంపిణి.
- గోరక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా సిద్ధం.
- కనీస పెన్షన్ రూ. 3వేలు.
- ప్రధాని గ్రామ సడక్ యోజన ద్వారా రోడ్ల నిర్మాణం మూడింతలు పెరుగుదల.
- అగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్లు అందించడం.
- దీనివల్ల విద్యాసంస్థల్లో 2లక్షల సీట్లను పెంచడం.
- రైతులకు కనీస మద్దతు ధర 50% పెంపు.
- చిన్న, సన్నకారు రైతుల కోసం పీఎం కిసాన్ పథకం అమలు.
- సైనికులకు ప్రత్యేక అలవెన్స్ లు.
- నెలకు రూ. 100 చెల్లిస్తే నెలకు మూడు వేల పెన్షన్ పొందే అవకాశం.
- గ్రాట్యూటీ పరిధి 10 లక్షల నుంచి 30 లక్షల పెంపు.
- రుణాలు సకాలంలో చెల్లించినవారికి రాయితీలు.
- ప్రకృతి విపత్తుల కారణంగా నష్టపోయినవారికి రుణాల రీషెడ్యూల్.
- సినీ నిర్మాణానికి సింగల్ విండో అనుమతులు.
- 12 % సినిమా టికెట్లపై జీఎస్టీ తగ్గింపు.
- టెలికం రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు.
- ప్రపంచంలో అతి తక్కువ ఖర్చుతో వాయిస్,డేటా ప్లాన్స్.


## రాష్ట్రాన్ని ఇలాగా ఉద్ధరించేది ? : కేశినేని



**రాజధాని వార్తలు, అమరావతి :** రాజ్యసభ సభ్యులు సుజనాచౌదరి, సీఎం రమేష్, టీజీ వెంకటేష్ లపై ట్విట్టర్‌లో ఎంపీ కేశినేని నాని విమర్శలు గుప్పించారు. మీరేదో ఈ రాష్ట్రాన్ని ఉద్ధరించడానికి బీజేపీ లోకి వెళుతున్నామని బిల్డప్ ఇచ్చారని కానీ, నిన్న కేంద్రం విడుదల చేసిన బడ్జెట్ చూశాక ఏపీ రాష్ట్ర ప్రజలకు మీరెందుకు పార్టీ మారారో బాగా అర్థమయ్యిందని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రాన్ని ఉద్ధరించడానికి బీజేపీలోకి చేరారో లేక మిమ్మల్ని మీరు ఉద్ధరించుకోడానికి చేరారో? అంటూ ఎంపీలపై విమర్శల దాడి చేశారు కేశినేని. రాజ్యసభ సభ్యులు సుజనా చౌదరి, సీఎం రమేశ్, టీజీ వెంకటేశ్, గరికపాటి మోహన్ రావు ఇటీవల బీజేపీలోకి చేరారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే... తాము బీజేపీలో చేరామన్నారు సుజనా చౌదరి. బీజేపిలో చేరిన అనంతరం ఎంపి సుజనా చౌదరి మీడియాతో మాట్లాడుతూ తాము బీజేపీలో చేరడానికి దారితీసిన పరిస్థితులపై, తమ నిర్ణయం వెనుకున్న కారణాలను విశ్లేషిస్తూ పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విభజన హామీలు నెరవేరాలంటే బీజేపీతో కలిసి పనిచేయాలని అభిప్రాయం వ్యక్తం చేస్తూనే.. బీజేపీతో సంఘర్షిస్తే ఉపయోగం లేదని తేల్చిచెప్పారు. అంతేకాకుండా యావత్ భారతం ఎవరితో ఉందనే విషయం ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికలతో తేలిపోయిందని స్పష్టంచేశారు.

## నారా లోకేష్‌పై అసభ్యకర పోస్టు...

**పోలీసులకు ఫిర్యాదు**



**రాజధానివార్తలు, అమరావతి :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టారు. ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తి లోకేష్‌పై అసభ్యవ్యాఖ్యలు చేస్తూ... ద ృశ్యాలతో కూడిన పోస్టును పెట్టారు. దీంతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య... పోలీసులకు ఫిర్యాదు చేశారు. లోకేష్ వ్యక్తిగత గౌరవానికి భంగం వాటిల్లే ప్రభాకర్ రెడ్డి పెట్టిన పోస్టు ఉందంటూ, తాడేపల్లి పోలీసులకు కంప్లైంట్ చేశారు. వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 3న ఈ పోస్టును గమనించి ప్రభాకరరెడ్డి గురించి ఆరా తీయగా, అతడు అమెరికాలోని న్యూజెర్సీలో ఉంటున్నాడని తెలిసింది. ప్రభాకర్ రెడ్డి ప్రవాస భారతీయుడని, వైసీపీ సానుభూతిపరుడని తేలిందన్నారు. ఈ మేరకు ప్రభాకరరెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నిందితుడి వ్యాఖ్యలతో కూడిన సీడీలను వర్ల పోలీసులకు అందజేశారు. మరోవైపు నారా లోకేష్ గత కొన్ని రోజులుగా ట్విట్టర్‌లో జగన్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ పోస్టులు పెడుతున్నారు.తాజాగా జగన్ పై ఆయన మరో ట్వీట్ చేశారు. 'కేసుల మాఫీ కోసం సాష్టాంగ పడ్డారు, ఏపీకి రావాల్సిన నిధులు,హక్కులు గాలికొదిలారు 25 ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచుతాం అన్నారు. కేంద్రం ముందు సాష్టాంగపడి ఏపీ ప్రజల మెడలు వంచారు. మీకు 22 ఎంపీలను ఇచ్చినందుకు కేంద్రం నుంచి జీరో బేస్డ్ న్యాచురల్ బడ్జెట్ సాధించారు.' అంటూ ఏపీ సీఎం తీరుపై లోకేష్ ట్వీట్ చేశారు. అయితే టీడీపీ నేతలు చేస్తున్న ట్విట్టర్ వ్యాఖ్యలపై వైసీపీ సీనియర్ నేత రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందిస్తున్నారు. ట్విట్టర్ వేదికగా ఆయన కూడా వీటికి ధీటుగా సమాధానమిస్తున్నారు.

# చంద్రబాబుపై జగన్ 'బౌన్స'ర్...



**రాజధాని వార్తలు, అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో గత టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చిన 9వేల పై చిలుకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బౌన్స్ అయిన వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. గత ప్రభుత్వంలో వివిధ శాఖల నుంచి నిధులను ఇష్టారాజ్యంగా ప్రభుత్వ ప్రాయోజిత సంక్షేమ పథకాలకు ఎన్నికలకు ముందు ఆదరాబాదరాగా మళ్లించారు. వీటిలో సీఎంఆర్‌ఎఫ్ నిధులు కూడా ఉన్నాయి. దీంతో బాధితులకు ఇచ్చిన చెక్కులు వరుసగా బౌన్స్ అయ్యాయి. వీటిపై ఆరా తీస్తున్న జగన్ సర్కారు.. అవసరమైతే బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. ఏపీలో గతంలో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం తమ అనుయాయులకు భారీ స్థాయిలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) కింద నిధులు కేటాయించింది. ప్రభుత్వంలో భాగంగా ఉన్న ఎమ్మెల్యేలు అడిగిందే తడవుగా సీఆర్‌ఎంఎఫ్ చెక్కులు జారీ చేసి, లక్షలాది రూపాయల మేర చెల్లింపులు చేశారు. అయితే సరిగ్గా ఎన్నికలకు ముందు ఓటర్లను ఆకట్టుకునే లక్ష్యంతో పసుపు-కుంకుమ, అన్నదాత సుఖీభవతో పాటు పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాలను తెరపైకి తెచ్చారు. వీటిని అమలు చేయాలంటే వేల కోట్ల రూపాయల ఖర్చు తప్పనిసరి అయింది. దీంతో ప్రభుత్వ శాఖల్లో ఖర్చు కాకుండా మిగిలి ఉన్న నిధులను విచ్చలవిడిగా దారి మళ్లించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ఖాతాలో ఉన్న నిధులు కూడా భారీగా దారి మళ్లించినట్లు అప్పట్లో ఆరోపణలు కూడా వచ్చాయి. అదే సమయంలో ఎన్నికల సమయం కాబట్టి అడిగిందే తడవుగా సీఆర్‌ఎంఎఫ్ చెక్కులు కూడా ఇస్తూ పోయారు. ఫలితంగా కోట్లాది రూపాయలు చెక్కులకు చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోయాయి. బాధితులకు ఇచ్చిన చెక్కులను వారు నగదుగా బదిలీ చేసుకునేందుకు ప్రయత్నించిన సందర్భంలో అవి బౌన్స్ అయ్యాయి. దీంతో బ్యాంకుల నుంచి బాధితులు నిరాశగా వెనుదిరిగారు. ఇలా బౌన్స్ అయిన చెక్కుల సంఖ్య 9 వేలకు పైమాటేనని ప్రస్తుత ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వీటి విలువ దాదాపు రూ. 30 కోట్ల నుంచి రూ. 40 కోట్లు ఉంటుందని సీఎంవో అధికారులు చెబుతున్నారు. ఇలా చెక్కులు బౌన్స్ అయిన వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై ఇప్పుడు ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టిసారిస్తోంది. సాధారణంగా ప్రస్తుతం దేశంలో అమల్లో ఉన్న చట్టాల ప్రకారం ప్రైవేటు వ్యక్తులు లేదా సంస్థలు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయితే సదరు చెక్కులు జారీ చేసిన వ్యక్తులు లేదా సంస్థల బాధ్యులకు జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా విధించే అవకాశముంది. అయితే ఈ చెక్కులన్నీ గత ప్రభుత్వం జారీ చేసినవి కాబట్టి అప్పట్లో ఇందుకు బాధ్యత వహించిన అధికారులపై చర్యలు తీసుకునే అంశాన్ని ప్రస్తుత జగన్ సర్కారు పరిశీలిస్తోంది. వీటిలో బాధితులతో చెక్ బౌన్స్ కేసులు పెట్టించే ఆలోచన కూడా ఉన్నట్లు తెలుస్తోంది. లేదా వీటిపై ఓ కమిటీ వేసి అక్రమాలను నిర్ధారించి కేసులు నమోదు చేస్తే ఎలా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

Potlabathuni Sreekanth
S/o. Lakshmana Rao
: 08645-234002
Cell : 98486 11593
LAKSHMI SAREES
D.NO. 11-327, Old Mangalagiri, MANGALAGIRI-522 503
Guntur Dist., A.P.
Manufacturers of
HANDLOOM, JARI, SILK,THREAD WORK SAREES & DRESS MATERIALS

## మూక దాడులతో అధికారం రాదు...

**బీజేపీపై అసదుద్దీన్ ఒవైసీ ఫైర్**



**రాజధాని వార్తలు, హైదరాబాద్ :** తెలంగాణలో అధికారాన్ని దక్కించుకోవడానికి అడ్డదారులు తొక్కుతున్నారని బీజేపీపై ఫైర్ అయ్యారు అసదుద్దీన్ ఒవైసీ. తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా అడుగుపెడుతున్న వేళ... ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఘాటైన విమర్శలు చేశారు. హైదరాబాద్ తీగల కుంటలో జరిగిన మూక దాడికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ... బీజేపీపై మండిపడ్డారు. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి బీజేపీ యత్నిస్తోందన్న ఆయన... అది జరగదన్నారు. మోడీ రెండు గుడులు తిరిగితే... కేసీఆర్ ఆరు ఆలయాలు తిరుగుతారన్న ఆయన... కేసీఆర్‌ని గద్దె దింపలేమని తెలిసే... బీజేపీ... మూక దాడులకు కుట్రలు పన్నుతోందని ఫైర్ అయ్యారు. తాను హిందూయిజానికి వ్యతిరేకిని కానన్న అసదుద్దీన్... హిందుత్వ అజెండాకు మాత్రమే వ్యతిరేకం అన్నారు. అమిత్ షా హైదరాబాద్ వస్తున్న సమయంలో అసదుద్దీన్ చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి.

## జైల్లో కూర్చొని వచ్చిన వాళ్లు హ్యాపీగా ఉన్నారు

**పవన్ కళ్యాణ్**



**రాజధాని వార్తలు, వాషింగ్టన్ :** సాధారణంగా విదేశాల్లో జరిగే తెలుగు మహా సభలకు దూరంగా ఉండే జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈసారి తానా సభలకు హాజరై ఆవేశపూరిత ప్రసంగం చేశారు. ఓట్లకు నోట్లు ఇచ్చి గెలిచిన పార్టీలు అధికారాన్ని పొందుతున్నాయనీ, అలాంటి పార్టీలు అధికారంలోకి వచ్చాక ప్రజలను పట్టించుకోవట్లేదనీ, ఆల్రెడీ డబ్బు ఇచ్చాం కాబట్టే తమకు ఓటు వేశారన్న ఆలోచనా ధోరణితో ఉంటున్నాయని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో... జనసేన ఓటమిపై స్పందించిన ఆయన... డబ్బులిచ్చి గెలవడం కంటే, డబ్బులు ఇవ్వకుండా,ఓట్లు రాకుండా ఓడిపోయినా ఆ అపజయాన్ని తాను సంతోషంగా స్వీకరిస్తానని అన్నారు. జైల్లో కూర్చొని వచ్చిన వాళ్లు ఇప్పుడు హ్యాపీగా ఉంటున్నప్పుడు ఏ తప్పూ చేయని, సత్యం మాట్లాడే తాను ఎందుకు బాధపడాలని పరోక్షంగా వైసీపీని టార్గెట్ చేశారు తాను రాజకీయాలు మాట్లాడట్లేదన్న పవన్ కళ్యాణ్... వాస్తవ పరిస్థితులు దారుణంగా ఉంటున్నాయన్నారు. ఓటుకు నోటు విధానాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. ఖుషి సినిమా తర్వాత రాజకీయాల్లోకి వచ్చి యువతను చైతన్య పరచాలనే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నానన్న ఆయన, స్వామి వివేకానంద స్ఫూర్తితో ఎంతో ఆలోచించి జనసేన పార్టీ పెట్టానన్నారు. ఎవరు ఎన్ని దెబ్బలు కొట్టినా వెనకడుగు వేయకూడదన్న బలమైన కాంక్షతో తాను ఉన్నట్లు తెలిపారు. జనసేన ఓటమి తర్వాత... ఆ అపజయాన్ని జీర్ణించుకోవడానికి తనకు 15 నిమిషాలే పట్టిందన్న పవన్... తాను స్కాములు చేసి ఎన్నికల్లో పోటీ చేయలేదని అన్నారు.మనుషుల్ని విడగొట్టి రాజకీయాలు చేయనన్న పవన్ కళ్యాణ్... మనుషుల్ని కలిపే రాజకీయాల్లో ఉంటానన్నారు. ఇలాంటి రాజకీయాల వల్ల దేశం విచ్ఛిన్నంమవుతుందన్న ఆయన... అపజయం తనకు మరింత బలాన్ని ఇచ్చిందన్నారు. విలువలతోనే జీవిస్తానన్న పవన్... బల్బుని కనిపెట్టిన థామస్ అల్వా ఎడిసన్‌లా ఎన్ని అపజయాలు ఎదురైనా పోరాడతానన్నారు.

## రాజధాని వార్తలు కలం

### బీజేపీ దగా

తెలుగింటి కోడలు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సంప్రదాయానికి భిన్నంగా సూట్‌కేస్‌కు బదులు ఎరుపురంగు పట్టుబట్టలో చుట్టిన బడ్జెట్‌ను పార్లమెంటుకు తీసుకురావడం తప్ప బడ్జెట్‌లో కొత్తదనం లేనేలేదు సరికదా..తీవ్ర వివక్ష మాత్రం బట్టబయలైంది. ఆమె తన పుట్టిపెరిగిన తమిళనాడుకు గాని, అత్తింటి ఆంధ్రప్రదేశ్‌కు , లేదా రాజ్యసభకు ఎంపికైన కర్ణాటకకు గాని ఆమె రిక్తహస్తాలను చూపడంలో వెనకకు తగ్గలేదు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు చిన్నచిన్న కవితలతో సభను ఉత్తేజపరిచేవారు. అయితే సీతారామన్ ఉర్దూ,హిందీ, సంస్కృత భాషల్లో కథలు చెప్పినప్పటికీ వాటి ప్రయోజనం శూన్యమే.. మరీ ముఖ్యంగా పొలంలో గడ్డిని ఏనుగుకువెయ్యాలి గాని ఏనుగును పొలంలో కట్టగూడదన్న ఉర్దూ కథ బీజేపీ ప్రభుత్వానికే అన్వయమవుతుంది. కాంగ్రెస్ హయాంలో ప్రజలను కాదని కార్పొరేట్లకు మేత వేసిపోషిస్తే.. ఎన్‌డీఏ ప్రభుత్వం మాత్రం దేశమనే పొలాన్నే (కార్పొరేట్లకు, విదేశీ పెట్టుబడులకు బార్లాగా తలుపులు తెరిచింది.) అప్పగించింది. దేశంలో నేటికీ సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే ప్రత్యక్ష ఉపాధిని కల్పిస్తోంది. సగటున రోజుకు రెండువేల మంది ఈ రంగాన్ని విడిచిపెట్టి ప్రత్యామ్నాయం చూసుకుంటున్నారు. ఉత్పాదక వ్యయంపై కనీసం యాభైశాతమైనా లాభాన్ని కళ్లజూసేలా చర్యలు చేపడతామంటూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను ఏకరువు పెట్టిన బీజేపీ ఎన్నికల ప్రణాళికకూ ఈ కేటాయింపులకూ పొంతనేలేదు. ఆహార రంగాన పరాధీనతను అధిగమించి, ఆర్థిక ప్రయోజనాలను దండి గా అందుకునే శాస్త్రీయ సేద్య ప్రణాళికను అమలు చేయడం మరచి, ఒక్క సేంద్రీయ వ్యవసాయానికే పెద్దపీట వేస్తామనేలా పాలకులు వ్యవహరించడం నేటి పరిస్థితుల్లో ఏ మాత్రం సరికాదు. నాణ్యమైన విత్తనాలు, సబ్సిడీతో కూడిన ఎరువులు, పురుగుమందులు, సకాలంలో తగిన రుణవసతి, సాంకేతిక తోడ్పాటు, పంటబీమా, గిట్టుబాటు ధరలు అందించినప్పుడే రైతన్న తిరిగి కోలుకోగలుగుతాడు. తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ కొత్త జవసత్వాలు పుంజుకుంటుంది. అటువంటి ప్రయత్నం చేయకుండా మాయమాటలతో కాలక్షేపం చేసే ఎత్తుగడ వల్ల సాగును సమాధి చేయడమే అవుతుంది.

ప్రభుత్వరంగంలో సర్కారీ పెట్టుబడులను ఉపసంహరించి, కుదించి, ప్రైవేటు రంగ పెట్టుబడుల కోసం వెంపర్లాడటం వల్ల జన బాహుళ్యానికి ఒనగూడే మేలు సంగతేమోకానీ కీడే ఎక్కువ. ఉపాధికి గండి పడుతుంది. ప్రభుత్వరంగంలో సర్కారు పెట్టుబడులు పెడితే ప్రజల ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. అందుకు పూర్తి విరుద్ధంగ సాగిన బీజేపీ బడ్జెట్‌లో 2030నాటికి 4.4 కోట్ల పురుషులు, 1.2కోట్ల మంది మహిళలు ఉద్యోగాలు కోల్పోవడం ఖాయం. బ్యాంకులలో మొండి బకాయిలు రూ.13లక్షల కోట్ల రూపాయలుండగా అవి ఈ ఏడాది కాలంలో రూ.15లక్షల కోట్లకు చేరాయి. అలాంటప్పుడు ప్రభుత్వరంగ బ్యాంకులు పుంజుకునేందుకు 70వేల కోట్ల రూపాయలు ఏ మాత్రం సరిపోవు. బ్యాంకుల విలీనాన్ని 12లక్షల మంది ఉద్యోగులు వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకుల పునరుజ్జీవనం వట్టి మాటలే..

పోలవరం, అమరావతి నిధులు, విజయవాడ, విశాఖ మెట్రో రైలుకు నిధుల విషయంలో ఏపీకి అన్యాయం జరిగింది. భారతమాల, సాగరమాల తదితర పథకాలలో ఏపీకి ఎంత కేటాయిస్తారనే దానిపై స్పష్టత లేదు. ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయానికి రూ.13 కోట్లు, గిరిజన విశ్వవిద్యాలయానికి రూ.8 కోట్లు కేటాయించారు. ఐఐటీ తిరుపతికి నిధులు కేటాయించలేదు. తెలుగు రాష్ట్రాల్లోని ఐఐఎం, ఎన్‌ఐటీ, ఐఐఎస్‌ఆర్, ట్రిపుల్ ఐటీలకు అవసరమైన నిధులను కేటాయింపుల్లో ఎక్కడా పేర్కొనలేదు. రెవెన్యూ లోటు అంశాలకు తెలుగింటి కోడలి పద్దులో ఎక్కడా చోటుదక్కలేదు.ఐదేళ్లల్లో ప్రభుత్వ వైఫల్యాలను రేఖామాత్రంగానైనా ప్రస్తావించ కుండా రానున్న రోజుల్లో అవే విధానాలతో ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేస్తామనడం ఆత్మవంచనే. సర్కారు ఆశించినట్లు 2024-25 కల్లా ఐదు లక్షల కోట్ల డాలర్ల స్థూలోత్పత్తి (జిడిపి) సాధించాలంటే వృద్ధి రేటు 8 శాతం తప్పనిసరిగా ఉండాలని సర్వేలో నిర్దేశిస్తూనే, మరోవైపు గతంలో వేసిన వృద్ధి అంచనాలు తప్పాయనీ అంగీకరించింది. ఏడాదిన్నర క్రితం ప్రవేశపెట్టిన సర్వేలో 2018-19లో ఏకంగా ఏడున్నర శాతం వృద్ధి సాధిస్తామనగా ఇప్పటికొచ్చేసరికి 6.8 శాతమేనంది. వాస్తవ లెక్కలొచ్చేసరికి ఇంకెంత తగ్గుతుందో తెలీదు. ప్రభుత్వం వృద్ధి రేటును ఎక్కువ చేసి చూపుతోందని, నాలుగున్నర శాతం కన్నా ఉండదని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో రాబోయే సంవత్సరాల్లో వృద్ధి రేటు సుస్థిరంగా 8 శాతం సాధించడం దుర్లభం. పైగా ఈ వ ృద్ధిని కేవలం ప్రైవేటు పెట్టుబడులపై ఆధారపడి పొదుపు, ఎగుమతులు, వృద్ధి, ఉపాధి కల్పన అనే సిద్ధాంతంతో సాధించాలనుకోవడం ఆత్మవంచన. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒడుదుడుకుల్లో ఉండగా, వాణిజ్య యుద్ధాలు సాగుతుండగా మన దేశానికి అపరిమితంగా పెట్టుబడులొస్తాయనడం అత్యాశే.

ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, మాటల మాయాజాలం, సామాన్యులకు పన్నుల బాదుడు.. ఇదీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్ స్వరూపం, అంతస్సూత్రం. పన్నుల రాయితీలో కార్పొరేట్లకు ఒక ఆర్థిక నీతి, మధ్యతరగతి వర్గానికి మరో ఆర్థిక నీతి అన్నట్లు వ్యవహరించింది. దేశాభివ ృద్ధికీ, ఆర్థిక ప్రగతికి వెన్నెముకలాంటి విద్య, ఉపాధి రంగాలకు నామమాత్రపు కేటాయింపులతో సరిపెట్టింది. ప్రజల్ని మభ్యపెట్టడంలో, మాయచేయడంలో మోడీని మించినవారు లేరన్నది స్పష్టమయింది.

## అగ్రికల్చర్ మిషన్‌పై సీఎం జగన్ సమీక్ష

**రాజధాని వార్తలు, తాడేపల్లి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం అగ్రికల్చర్ మిషన్‌పై సమీక్ష నిర్వహిస్తున్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పెట్టుబడి సాయం, పగటిపూట 9 గంటల నిరంతర విద్యుత్ తదితర అంశాలపై చర్చించేందుకు ఆయన ఇవాళ ఉదయం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబుతో పాటు అధికారులుతో సమావేశం అయ్యారు. కాగా వ్యవసాయ రంగ సంక్షోభానికి పరిష్కార మార్గాలు కనుగొనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం విధాన సలహా మండలిగా అగ్రికల్చర్ (వ్యవసాయ) మిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వ్యవసాయం, అనుబంధ రంగాలు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఉత్తమ సమన్వయానికి ఈ మిషన్ దోహదపడుతుంది. రైతాంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు ఎప్పటికప్పుడు ఉత్తమమైన సేవలు అందించడం, ఉత్పత్తి, మార్కెటింగ్, వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తుల ధరలు సహా వ్యవసాయానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలిస్తుంది. అలాగే వ్యవసాయ సంస్థలకు, రైతాంగానికి ఎప్పటికప్పుడు మార్గదర్శకత్వం వహిస్తుంది. రైతులు సాధికారిత సాధించేలా విధానపరమైన ప్రాథమిక వేదికగా ఉంటుంది. ఈ మిషన్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చైర్మన్‌గా, రైతు నాయకుడు ఎంవీ ఎస్ నాగిరెడ్డి వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

## ఏపీకి మళ్లీ మొండిచెయ్యి

(మొదటిపేజీ తరువాయి)

విమాన సర్వీసు నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడి నుంచి బెంగుళూరుకు మరో సర్వీసుని నడపాలన్న ప్రతిపాదన ఉంది.

**అంతర్జాతీయ సర్వీసులు అత్యావశ్యం**

ఉడాన్ పథకంలో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాల నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులు నడిపితే ఎంతో మేలు. విజయవాడ-సింగపూర్ మధ్య లోటు భర్తీ నిధి విధానంతో రాష్ట్ర ప్రభుత్వమే విమాన సర్వీసును నడిపించింది. ఇటీవలే దీనిని నిలిపేశారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి మాత్రమే ఉడాన్ పథకంలో అంతర్జాతీయ సర్వీసులు నడిపే వెసులుబాటు ఉంది. ఇదే విధానం ఇక్కడా వర్తింపజేయాలని ప్రజలు కోరుతున్నారు. పెట్టుబడి లేని వ్యవసాయానికి చిరునామాగా మన రాష్ట్రం ఇప్పటికే ఐక్యరాజ్యసమితి పర్యావరణ విభాగం నుంచి గుర్తింపు పొందింది. 2016 నుంచి మొదలైన ఈ విధానాన్ని సుమారు 5 లక్షల మంది రైతులు అందిపుచ్చుకుని ఎరువులు, పురుగు మందులు వాడకుండా సాగు చేస్తున్నారు. పెట్టుబడి లేని సేద్యం విధానానికి మరింత ప్రోత్సాహం కల్పించనున్నట్లు తాజా బడ్జెట్లో కేంద్రం ప్రకటించింది. దీంతో ఎక్కువ నిధుల లభ్యతకు అవకాశం ఉంది.

**పత్తి కొనుగోలుకు నిధుల పెంపు**

పత్తి పండించే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో నాలుగోస్థానంలో ఉంది. నిధుల లేమితో భారత పత్తి సంస్థ(సీసీఐ) వెంటనే కొనుగోళ్లకు రంగంలోకి దిగడం లేదు. ఈ సారి బడ్జెట్లో పత్తి కొనుగోలుకు కేటాయించే మొత్తాన్ని కేంద్రం రూ.924 కోట్ల నుంచి రూ.2017.57 కోట్లకు పెంచారు. దీంతో సీసీఐకి నిధుల సమస్య పరిష్కారం అవుతుంది. సకాలంలో కొనుగోళ్లు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# 100% ఫీజు రీయింబర్స్

- కొలువులకు భరోసాగా విద్య
- 75శాతం లోకల్‌కిచ్చేలా చట్టం
- విద్యా సంస్కరణల కమిటీ భేటీలో సీఎం జగన్ వెల్లడి

**రాజధాని వార్తలు, అమరావతి :** 'విద్య అనేది వ్యాపారం కాదు, సేవ మాత్రమే. గ్రామాల్లో ఉన్నవారు లక్షలకు లక్షలు ఫీజులు కట్టడం కష్టం. వారి కోసం నూరుశాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తాం' అని సీఎం జగన్ వెల్లడించారు. స్కూలు, కాలేజీ ఫీజుల నియంత్రణ, పర్యవేక్షణ కోసం ఒక రెగ్యులేటరీ వ్యవస్థను తీసుకువస్తామని, చట్టం కూడా చేస్తామని తెలిపారు. బోర్డింగ్, లాడ్జింగ్‌కోసం ఇంటర్మీడియెట్ దాటిన ప్రతి విద్యార్థికీ ఏటా రూ.20వేలు ఇస్తామన్న ఆయన, ఈ డబ్బు కూడా తల్లికే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. విద్యారంగ సంస్కరణలపై ఏర్పాటైన నిపుణులకమిటీ తనతో శుక్రవారం సమావేశమైన సందర్భంగా ప్రభుత్వ ఆలోచనలను సీఎం జగన్ వెల్లడించారు. 'రాష్ట్రంలో నిరక్షరాస్యత ఉండకూడదు. ఏ దశలోను పిల్లల చదువు ఆగకూడదు. స్కూలు నుంచి ఉన్నతవిద్య పూర్తయ్యే వరకు డ్రాపవుట్ లేకుండా చేయాలి. డిగ్రీ తీసుకున్నాక ఉద్యోగం వచ్చే పరిస్థితి ఉండాలి' అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బాగుచేయడాన్ని ఒక సవాల్‌గా తీసుకున్నామని చెప్పారు. 'గత ప్రభుత్వం పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు వెళ్లనీయకుండా నిరుత్సాహపరిచింది. 6-8 నెలలైనా మధ్యాహ్న భోజన కార్మికులకు సరుకులకు బిల్లులు చెల్లించలేదు. పుస్తకాలు సకాలానికి ఇవ్వలేదు. ఏప్రిల్, మే, జూన్ మొదటివారంలో అందాల్సిన డబ్బులు అక్టోబరు వచ్చినా అందించలేదు. 'మాకు పుస్తకాలు అందలేదం'టూ పాదయాత్రలో అక్టోబరు నెలలో పిల్లలు నాకు చెప్పిన సందర్భాలు ఉన్నాయి' అని చెప్పారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..



**మెరుగ్గా.. మెండుగా..**

'అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. బాత్రూమ్‌లు, తాగునీరు, ఫర్నిచర్, బ్లాక్ డోర్డులు, ఫ్యాన్లు, ప్రహరీలు, ఫినిషింగ్ వర్కులు.. ఇలా ప్రతి పనినీ ప్రాధాన్యతా క్రమంలో చేపడతాం. మధ్యాహ్న భోజనం నాణ్యతను బాగా పెంచుతాం. ప్రతి పిల్లవాడికి 3 జతల యూనిఫాం, ఒక జత బూట్లు ఇస్తాం. విదార్థుల తల్లిదండ్రులకే యూనిఫాం కుట్టుకూలి చార్జీలు, షూలు, సాక్సుల కోసం డబ్బులు కూడా ఇస్తాం. స్కూళ్లలో మధ్యాహ్న భోజనం సరఫరా బాధ్యతలను అర్బన్ ప్రాంతాల్లో 'అక్షయపాత్ర'కు, గ్రామీణ ప్రాంతాల్లో అప్పుడున్న డ్వాక్రాలకు అప్పగిస్తాం'

**ప్రతి పాఠశాలలో కమిటీ**

'రాజకీయాలకు దూరంగా ప్రతి పాఠశాలలో విద్యా కమిటీ ఏర్పాటు చేస్తాం. 75% ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చేందుకు చట్టం తీసుకువస్తాం. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక ఇంజనీరింగ్ కాలేజీని ఎంపిక చేసుకుని స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌గా మలిచి, ఆ ప్రాంతంలో ఉన్న వారికి శిక్షణ ఇప్పిస్తాం. ఈ సెంటర్ జిల్లాలోని పారిశ్రామిక వర్గాలతో సంబంధాలు కలిగి ఉంటుంది. విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాలన్న కల పరిపూర్తి కోసమే ఇదంతా చేస్తున్నాం. దీనికి కమిటీ సభ్యుల సహకారం , ప్రోత్సాహం అవసరం'

**శస్త్రచికిత్స జరగాలి: నిపుణులు**

రాష్ట్రంలో విద్యా సంస్కరణలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ శుక్రవారం సచివాలయంలో తొలిసారిగా భేటీ అయ్యింది. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్‌తోపాటు ఉన్నత విద్యాశాఖ స్పెషల్ సీఎస్ జేఎసవీ ప్రసాద్, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుడితి రాజశేఖర్, కళాశాల విద్య కమిషనర్ సుజాతశర్మ, సాంకేతిక విద్య/ ఇంటర్ విద్య కమిషనర్ కాంతిలాల్ దండే ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేశ్ మాట్లాడుతూ.. 'విద్యా విధానంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలన్న ధ్యేయంతోనే నిపుణుల కమిటీని ఏర్పాటుచేశాం' అని అన్నారు. విద్యావిధానాల్లో సంఖ్య కంటే నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణన్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని పిల్లలను దృష్టిలో ఉంచుకుని విద్యా విధానంలో సంస్కరణలు ఉండాలని ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ సుధా నారాయణ మూర్తి అన్నారు. విద్యా వ్యవస్థను మెరుగపరచడానికి శస్త్ర చికిత్స అవసరమని నిపుణుల కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. విద్యా రంగంలో సీఎం తీసుకుంటున్న చర్యలు గొప్ప మార్పును తీసుకువస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

**ప్రైవేటుకూ 'ఒడి' అన్నా.. తగ్గని సర్కారీ హాజరీ**

'ప్రైవేట్ స్కూళ్లకు 'అమ్మఒడి' ఇస్తామని ప్రకటించినా, చాలా మంది ప్రభుత్వ స్కూళ్లలో చేరడానికి రావడం శుభపరిణామం. మా మీద ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం. 'ప్రస్తుతం ఉన్న టీచర్లకు ఇంగ్లిషలో బోధన చేసేలా శిక్షణ ఇవ్వాలి. స్కూళ్లలో ఈ-లెర్నింగ్ విధానాలను తీసుకురావాలి. చిన్న పిల్లలకు బాగా అర్థమయ్యే విధంగా బోధన ఉండాలి. హైస్కూళ్లను జూనియర్ కాలేజీలుగా కొనసాగించడానికి తగిన ఆలోచనలు చేయాలి. కేవలం సలహాల్లోనే కాదు., వాటి అమల్లో కూడా భాగస్వామి కావాలి. ఇంజనీరింగ్ కాలేజీల్లో సంవత్సరం పొడవునా పర్యవేక్షణ జరిగేలా చూడాలి. ప్రతి 15 రోజులకోసారి కమిటీ సమావేశం కావాలి. నెలకోసారి నేను స్వయంగా నిపుణుల కమిటీ సమావేశంలో పాల్గొంటా' అని సీఎం జగన్ అన్నారు.

# తన రాజీనామాపై రాహుల్ గాంధీ లేఖ



అద్భుతమైన ఈ దేశంలో అంతర్భాగంగా నిలిచే సమున్నతమైన విలువలు, లక్ష్యాలు కలిగిన కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడం ఓ గొప్ప గౌరవం. అందుకు దేశానికి, కాంగ్రెస్ పార్టీకి నేనెంతో రుణపడి ఉంటాను.

2019 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఎదురైన ఓటమికి పార్టీ అధ్యక్షుడిగా నేను బాధ్యత వహిస్తున్నాను. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి జవాబుదారీతనం ఎంతో కీలకం. ఈ కారణంగా నేను కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశాను.

పార్టీని పునర్ నిర్మించడానికి కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరం. 2019లో పార్టీ ఓడిపోవడానికి అనేక మంది వ్యక్తుల్ని జవాబుదారీగా చేయాల్సి ఉంది. ఇతరుల్ని జవాబుదారీగా చేసి, నా బాధ్యతను విస్మరించండి పార్టీ అధ్యక్షుడిగా నాకు సహేతుకం కాదు. చాలా మంది నా సహచరులు నా తదుపరి కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఉండే వ్యక్తిని నన్ను నామినేట్ చేయమన్నారు. పార్టీకి నేతృత్వం వహించే కొత్త వ్యక్తిని నేను ఎంపిక చేయడం అన్నది సరికాదు. మన పార్టీకి ఘనమైన చరిత్ర ఉంది.గొప్ప వారసత్వం ఉంది. దానిని నేను సమున్నతంగా గౌరవించాలి. మన పార్టీ ఈ దేశ సంస్కృతితో పెనవేసుకొనిపోయింది. అటువంటి మన పార్టీని ధైర్యంతో, ప్రేమతో, విశ్వసనీయతతో నేతృత్వం వహించే వ్యక్తిని ఎంపిక చేయడంలో పార్టీ ఉత్తమ నిర్ణయం తీసుకోగలదన్న నమ్మకం నాకుంది. నూతన అధ్యక్షుడిని వెతికే ప్రక్రియను పార్టీ ఏర్పాటుచేసే ఓ నాయక బృందానికి అప్పజెప్పమని నేను రాజీనామా చేసిన వెంటనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోని సహచరులకు సలహా ఇచ్చాను. అందుకు తగిన అధికారాలు వారికి ఇవ్వడంతోపాటు, అధ్యక్షుడి ఎంపిక విధానం సాఫీగా జరిగినపోవాలని అందుకు నా పూర్తి సహకారం ఉంటుందని వారికి చెప్పాను.

నా పోరాటం రాజకీయ అధికారం కోసం జరిగే ఓ సాధారణ యుద్ధం కాదు. బీజేపీ పట్ల నాకేమీ కోపంగానీ, ఏహ్యతగానీ లేవు. అయితే, భారతదేశం పట్ల బీజేపీ వారికున్న ఆలోచనల్ని నా శరీరంలోని ప్రతి అణువు ప్రతిఘటిస్తుంది. నాలో భారతీయత అణువణువునా పరివ్యాప్తమై ఉన్నది కనుకనే వారి భావజాలాన్ని ప్రత్యక్షంగా వ్యతిరేకించడం జరుగుతున్నది. నిజానికి ఇది కొత్త పోరాటమేమీ కాదు. వేల సంవత్సరాలుగా మన గడ్డపైన ఈ పోరాటం సాగుతూనే ఉంది. వారు అనేక వైరుధ్యాలను చూస్తున్నారు. నేను పలు సారూప్యతలను దర్శిస్తున్నాను. వారు ఏ హ్యతను చూస్తున్నారు. నేను ప్రేమను చూస్తున్నాను. వారు దేని గురించైతే భయపడుతున్నారో,దానిని నేను పెనవేసుకున్నాను.

నాలాగే కోట్లాది మంది నా ప్రియమైన సహచర భారతీయుల హృదయాలలో కారుణ్యత నిండుగా వ్యాప్తించి ఉంది. ఇటువంటి గొప్ప దేశాన్ని మనం ఎన్ని కష్టాలు ఎదురైనా కాపాడుకోవాలి. భిన్నత్వంలో ఏకత్వంగా నిలిచే మన దేశాన్ని విచ్ఛిన్నం చేయడంలో భాగంగానే దేశంపైన, మహోన్నతమైన రాజ్యాంగంపైన దాడులు జరుగుతున్నాయి. నేను జరిపే ఈ పోరాటంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. నేను కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతకలిగిన సైనికుణ్ణి. కర్తవ్యనిష్టకలిగిన భారతమాత బిడ్డను. నేను నా చివరి శ్వాస వరకు భారతమాత సేవలో, దేశ రక్షణలో కొనసాగుతాను. జరిగిన ఎన్నికలలో మనం సర్వశక్తులు ధారబోసి హుందాగా పోరాడాం. మన ఎన్నికల ప్రచారం సోదరభావంతో, సహనంతో.. అన్ని వర్గాలు, మతాల ప్రజల పట్ల గౌరవంతో సాగింది. నేను వ్యక్తిగతంగా ప్రధానమంత్రితో పోరాడాను. ఆరెస్సెస్‌తోను, వారి గుప్పిట్లో ఉన్న సంస్థలతో పోరాడాను. భారతదేశం పట్ల నాకు ఎనలేని ప్రేమ ఉంది కనుక నేను పోరాడాను. ఏ విలువల పునాదుపైన ఈ దేశం నిర్మించబడిందో వాటిని పరిరక్షించడానికి నేను పోరాటం చేశాను. కొన్ని సమయాలలో,నేను ఒంటరిగానే నిలబడాల్సి వచ్చింది. అందుకు నేను ఎంతో గర్వపడతాను. మన పార్టీ కార్యకర్తలు, సభ్యులు.. లింగభేదం లేకుండా పురుషులు, మహిళలు నాకు ప్రేమను, ఔన్నత్యాన్ని, సభ్యతను నేర్పారు. వారు కనపర్చిన స్ఫూర్తి, సంకల్పబలం నుండి నేను ఎంతో నేర్చుకున్నాను.

ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగాలంటే దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలు తటస్థ వైఖరితో పని చేయాలి. మధ్యవర్తులుగా వ్యవహరించాల్సిన సంస్థలు, స్వేచ్ఛతో పనిచేసే పత్రికా రంగం, స్వతంత్రత గలిగిన న్యాయ వ్యవస్థ, పారదర్శకతతో, తటస్థంగా పనిచేసే ఎన్నికల సంఘం లేకుండా ఎన్నికలు స్వేచ్ఛగా జరగవు. అంతకాదు.. ఒక పార్టీ పెద్ద ఎత్తున ఆర్థిక వనరుల్ని ఎన్నికల్లో ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడితే.. ఆ ఎన్నికలు స్వేచ్ఛగా జరగవు.

2019 ఎన్నికలలో మనం ఓ రాజకీయపార్టీతో పోరాడలేదు. ప్రతిపక్షంపై మోహరించిన దేశంలోని సకల వ్యవస్థలు, అధికార యంత్రాంగంతో పోరాటం చేశాం. దురదృష్టం ఏమిటంటే.. ఒకప్పుడు తటస్థతకు మరోపేరుగా నిలిచిన వ్యవస్థలు నేడు నిర్వీర్యం అయిపోవడం స్పష్టంగా కన్పించింది.

దేశంలోని కీలకమైన సంస్థాగత వ్యవస్థలన్నింటినీ కైవసం చేసుకోవాలన్న ఆరెస్సెస్ లక్ష్యం పూర్తయింది. మన ప్రజాస్వామ్య మూలాలు బలహీన పడ్డాయి. ఇకపై ఎన్నికలన్నవి దేశ భవిష్యత్తును నిర్దేశించేవిగా కాక, కేవలం ఓ తంతులా మారే ప్రమాదం ఏర్పడింది.

ఈ అధికార హస్తగతం భవిష్యత్‌లో ఊహించని స్థాయిలో హింసను ప్రేరేపించే అవకాశం ఉంది. ఇది దేశానికి ఎంతో కీడు కలిగిస్తుందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు, ఆదివాసీలు, దళితులు, మైనార్టీలు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఏర్పడింది.ఇవన్నీ మన దేశ ఆర్థిక వ్యవస్థను, దేశ ప్రతిష్టను దిగజారుస్తాయి. ప్రధానమంత్రి గెలుపు.. ఆయనపై మనం చేసిన అవినీతి ఆరోపణల్ని తుడిచి వేయలేవు. విచ్చలవిడిగా చేసే ధన ప్రవాహం, ప్రచార ఆర్భాటాలతో నిజాన్ని తొక్కి పెట్టలేవు.

మన రాజ్యాంగ వ్యవస్థలను పరిరక్షించుకోవడానికి దేశం యావత్తూ సంఘటితం కావాలి. ఈ ప్రక్రియకు కాంగ్రెస్ పార్టీ ఓ పరికరంగా ఉంటుంది. ఎంతో ముఖ్యమైన ఈ లక్ష్య సాధనకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రూపాంతరం చెందాలి. ప్రస్తుతం బీజేపీ ఒక పద్ధతి ప్రకారం భారత ప్రజల గొంతుకులను నొక్కేస్తోంది.ఆ గొంతుకలను కాపాడాల్సిన బాధ్యత, ఆ గళాలను వినిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉంది.

భారతదేశం ఎన్నడూ ఒకే గొంతుకతో లేదు. ఇకపై ఉండబోదు కూడా. అనేక స్వరాలు, గళాలు వినిపించాలి. ఆ శబ్దాలు ఉత్తుంగ తరంగాలుగా నినదించాలి.అదే భరతమాతకు ఇచ్చే నిజమైన నివాళి అవుతుంది.

స్వదేశం నుండి, విదేశాల నుండి వేలాదిమంది. భారతీయులు నాకు మద్దతు, సంఘీభావాన్ని తెలుపుతూ ఉత్తరాలు రాశారు. సందేశాలు పంపించారు. అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నా పూర్తి శక్తి మేరకు కాంగ్రెస్ పార్టీ ఆదర్శాలను కొనసాగించడానికి కృషి చేస్తాను. అవసరమైన సందర్భాలలో పార్టీకి నా సేవలు, సలహాలు అందించడానికి నేను అందుబాటులో ఉంటాను. కాంగ్రెస్ పార్టీ అదర్శాలకు మద్దతు తెలిపేవారికి, ముఖ్యంగా మన ప్రియమైన కార్యకర్తలకు ఒకటే చెప్పదలిచాను. మన భవిష్యత్ పట్ల నాకు పూర్తి విశ్వాసం ఉంది. మీ అందరి పట్ల నాకు ఎనలేని ప్రేమ ఉంది. మన దేశంలో అధికారాన్ని త్యాగం చేసే అలవాటు లేదు. అయితే, అధికారంలోకి రావాలన్న ఆకాంక్షతో మన ప్రత్యర్థుల్ని ఓడించలేము. పార్టీ ఆదర్శాలను ముందుకు తీసుకెళుతూ ప్రత్యర్థులపై పోరాటం చేయాలి. నేను కాంగ్రెస్ వాదిగా పుట్టాను. నేను ఎళ్లవేళలా పార్టీతో మమేకం అయ్యాను. అంతేకాదు.. కాంగ్రెస్ పార్టీ నా జీవితం. ఎప్పటికీ అలాగే ఉంటుంది.

**జైహింద్**
**రాహుల్ గాంధీ**

# తెదేపాకు ఓట్లేస్తే చంపేస్తారా!

**రాజధాని వార్తలు, ఒంగోలు :** రౌడీయిజం, అరాచకం చేయడానికి మీకు ప్రజలు అధికారం ఇచ్చారా? అని తెదేపా అధినేత, ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు. "రాష్ట్రంలో తెదేపాకు ఓట్లేసిన వారిని భయపెడుతున్నారు. దాడులు చేసి చంపేస్తున్నారు. పద్మను ఆడబిడ్డ అని కూడా చూడకుండా వివస్త్రను చేసి, పైశాచికంగా ప్రవర్తించారు. ఇందుకు బాధ్యులయిన వాళ్లను కఠినంగా శిక్షించవలసిందే" అంటూ డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గం రుద్రమాంబపురంలో వైకాపా నాయకుల దాడిలో బలవన్మరణం చెందిన బసంగారి పద్మ కుటుంబాన్ని శుక్రవారం చంద్రబాబు పరామర్శించారు. ఇంతటి హృదయవిదారక సంఘటనను తన జీవితంలో చూడలేదంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు. "ఆడబిడ్డలు శీలం కోసం బతుకుతారు. బసంగారి పద్మ పట్ల వైకాపా వాళ్లు అత్యంత దారుణంగా ప్రవర్తించారు. ఇలాంటి సంఘటనలు సాధారణమేనన్నట్లు హోంమంత్రి మాట్లాడుతున్నారు. మీ కుటుంబానికి, బంధువులకు ఇలా జరిగితే ఊరుకుంటారా? మరో ఆడబిడ్డకు ఇలా జరగకుండా ఉండాలంటే రాష్ట్రంలోని ప్రతి మహిళ స్పందించాలి.' అని పిలుపు ఇచ్చారు.

**పోలీసులు మిన్నకుంటే... రావణకాష్ఠమే..**

- రుద్రమాంబపురం సంఘటన దారుణం
- తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు ధ్వజం
- బాధితులకు ఆర్థిక సాయం అందజేత

"వైకాపా అధికారంలోకి వచ్చాక తెదేపా కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఆరుగురిని చంపేశారు. 95 మందిపై దాడి చేశారు. ఒంగోలులో బాలికపై సామూహిక అత్యాచారం జరిగితే ఇప్పటికీ నిందితులపై చర్యలు లేవు. పద్మ విషయంలోనూ పోలీసులు సరిగా స్పందించలేదు. పోలీసుల తీరేం బాగా లేదు. రాష్ట్రంలో తెదేపా వారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెడితే, వైకాపా నాయకులపై బెయిల్ వచ్చే కేసులు పెడుతున్నారు. డీజీపీకి ఫిర్యాదు చేస్తే ఎగతాళి చేస్తున్నారు. పోలీసులు నిర్వీర్యం అయిపోతే రాష్ట్రం రావణకాష్ఠంగా మారుతుంది. ఊరు ఏకమై తిరగబడితే మీరు ఏం చేయలేరు" అంటూ పోలీసులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

పద్మ మృతికి సంతాపసూచకంగా రెండు నిమిషాల మౌనం పాటించారు. ఆమె కుటుంబాన్ని పార్టీ అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా



ఇచ్చారు. పార్టీ తరపున రూ. 5 లక్షల సాయం అందించారు. పద్మ ఇద్దరు పిల్లలకు స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెరో రూ. లక్ష వంతున సాయం అందించారు. చంద్రబాబు వెంట మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, చీరాల, అద్దంకి, కొండపి ఎమ్మెల్యేలు చినరాజప్ప, కరణం బలరాం, గొట్టిపాటి రవికుమార్, డి.బి.వి.స్వామి, పార్టీ జిల్లా అధ్యక్షుడు దామచర్ల జనార్దన్ పద్మ కుటుంబాన్ని పరామర్శించారు.

**వైకాపా అరాచకాలు పేట్రేగాయి**

రాష్ట్రంలో అధికారం అండతో వైకాపా వర్గీయుల అరాచకాలు పేట్రేగాయని తెదేపా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. 40 రోజుల్లో ఆరుగురు తెదేపా కార్యకర్తలను హత్య చేయడాన్ని కిరాతక చర్యగా దుయ్యబట్టారు. ఆయన పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్సులో మాట్లాడారు. పది జిల్లాల్లో వందకు పైగా దాడులు జరిగాయని, వీటిలో 80కి పైగా భౌతిక దాడులు కాగా 54 ఆస్తి విధ్వంసాలు, దౌర్జన్యాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు. గ్రామాలు ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా కార్యకర్తలను బెదిరించడం, వారి పొలాలను సాగు చేసుకోకుండా అడ్డుపడటం, రహదారులకు అడ్డంగా గోడలు కట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. అనంతపురం జిల్లా ధర్మవరంలో చంద్రశేఖర్‌ను, తాడిపత్రిలో భాస్కర్ రెడ్డిని, బత్తలపల్లి మండలంలో రాజప్పను, మంగళగిరిలో ఉమాయాదవ్‌ను, కర్నూలు జిల్లా డోన్‌లో శేఖర్‌రెడ్డిని హత్య చేశారని, ప్రకాశం జిల్లా పర్చూరులో తెదేపా మహిళా కార్యకర్త పద్మను దారుణంగా అవమానించడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని చెప్పారు. దాడులపై తెదేపా ప్రత్యేక విభాగం టోల్‌ఫ్రీ నంబరు 7306299999కు ఫోన్ చేసి సమాచారమివ్వాలని కోరారు. కార్యకర్తలకు అండగా ఉండేందుకు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తున్నామని చెప్పారు. 9న కడప, అనంతపురం జిల్లాల్లో పర్యటిస్తానని తెలిపారు. చంద్రబాబు సోమవారం మంగళగిరిలో పర్యటించి వైకాపా దాడిలో మృతి చెందిన పార్టీ కార్యకర్త ఉమాయాదవ్ కుటుంబసభ్యులను పరామర్శించనున్నారు.

# కష్టాలు దాటుకుని.. సివిల్స్ ర్యాంకు సాధించి

ఆమె

మాది గుజరాత్‌లోని అమ్రేలీ జిల్లాలో ఉన్న సమర్ కుండ్ల. నాన్న టీచర్. ఆ ప్రాంతంలో అమ్మాయిలపట్ల వివక్ష ఉన్నా మా నాన్న మాత్రం బాగా చదువుకోవాలని నన్ను ప్రోత్సహించేవారు. ఆయన టీచర్ కావడంతో ఇంట్లోనూ ఎప్పుడూ చదువు గురించే మాట్లాడేవారు. అందుకేనేమో నేనెప్పుడూ చదువులో ముందుండే దాన్ని. పదో తరగతి, ఇంటర్ గుజరాతీ మాధ్యమంలో పూర్తి చేశాక రాజ్ కోట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో డిప్లొమా చదివా. ఆ తరవాత మూడు వేర్వేరు యూనివర్సిటీల నుంచీ సంస్కృతం, హిందీ, ఆంగ్ల భాషల్లో బీఏ లిటరేచర్ పూర్తిచేశా. ప్రైమరీ టీచర్ ట్రైనింగ్! సర్టిఫికెట్ కూడా పొందా. అప్పటికే నాకు ఇరవై ఐదేళ్లు నిండాయి. మా బంధువులూ, ఇరుగుపొరుగు వారూ 'ఇంకాఎన్నాళ్ళచదివిస్తారు... మీ అమ్మాయికి పెళ్ళిచేస్తారా అసలు' అని వెటకారంగా మాట్లాడేవారు. నేను పట్టించుకోకుండా సివిల్స్ పైన దృష్టి పెట్టా. ఇంతలో మ్యారేజ్ బ్యూరో ద్వారా రాజ్ కోట్ నుంచి ఓ సంబంధం వచ్చింది. అబ్బాయికి న్యూజిలాండ్‌లో ఉద్యోగం. తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. ఆస్తులూ ఉన్నాయి. 'నాకూతురు విదేశాల్లో స్థిరపడుతుంది' అనుకున్నారు నాన్న. వెంటనే సంబంధం ఖాయం చేశారు. నేనూ న్యూజిలాండ్ జీవితాన్ని ఊహించుకొని ఎంతగానో మురిసిపోయా. కోటి ఆశలతో అత్తారింట్లో అడుగుపెట్టా. అక్కడకు వెళ్ళి ఒక్కరోజైనా గడవకముందే– తమకిచ్చిన కట్నం చాలదనీ అదనంగా మరికొంత కట్నం డబ్బూ, బైకూ, కారూ తీసుకురావాలనీ డిమాండ్ చేశారు. 'నాన్నది చాలీచాలని జీతం. అవన్నీ ఇచ్చే స్తోమత ఆయనకు లేదంటే కొట్టేవారు. అన్నం పెట్టకుండా పస్తులుంచేవారు. అమ్మానాన్నలకు ఈ విషయాలు తెలిస్తే బాధపడతారని చెప్పేదాన్ని కాదు. ఎంత తిట్టినా కొట్టినా పుట్టింటికి వెళ్లకుండా వాళ్లడిగినవి తేకుండా ఉండటంతో నన్ను వదిలించుకోవాలనుకున్నారు. ఒక రోజు రాత్రి... నన్ను ఇంటి బయట పడుకోమని, నేను నిద్రపోయాక కనీసం మాటమాత్రమైనా చెప్పకుండా ఇంటికి తాళం వేసుకుని నా భర్త తన తల్లిదండ్రులతో సహా న్యూజిలాండ్ వెళ్లిపోయాడు.

**అతడిని శిక్షించాలని...**

కాళ్ల పారాణి ఆరకముందే... పెళ్లైన పదిహేను రోజులకే కట్టుబట్టలతో పుట్టింటికి చేరాల్సివచ్చింది. నేను ఒంటరిగా వెళ్లడం చూసి బెంగతో వచ్చాననుకున్నారు అమ్మానాన్నలు. నేను చెప్పిన విషయం విన్నాక గుండెలు బాదుకున్నారు. అమ్మ దిగులుతో మంచం పట్టింది. నా భర్త మనసు మార్చుకుని తిరిగి వచ్చాడేమోనని మధ్య మధ్యలో మా అత్తారింటికి వెళ్లి చూసి మూసిన తలుపుల ముందే కాసేపు కూర్చుని వచ్చేదాన్ని. ఒకరకంగా చెప్పాలంటే పిచ్చిదానిలా ప్రవర్తించేదాన్ని. ఎన్ని ప్రయత్నాలు చేసినా న్యూజిలాండ్‌లో అతడి వివరాలు తెలియలేదు. అతడు నన్ను అంత అవమానకరంగా వదిలేసి వెళ్లిపోయాడనే విషయాన్ని జీర్ణించుకోలేకపోయా. కట్నం కోసం, కారు కోసం నన్ను వదిలేశాడనే బాధకంటే మోసం చేశాడనే కసే నాలో పెరిగింది. ఎలాగైనా అతడిని వెతికి పట్టుకోవాలని మ్యారేజీ బ్యూరోని సంప్రదించా. 'పెళ్లి కుదర్చడం వరకే మా పని' అంటూ వారు మాతో మాట్లాడటానికి కూడా ఇష్టపడలేదు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేద్దామంటే పరువు పోతుందని అమ్మ గోల చేసింది. చివరికి న్యూజిలాండ్ పోలీసులకు ఫిర్యాదు చేశా. మెయిల్ కూడా పెట్టా. నెలలు గడిచినా ఎవరూ స్పందించకపోయేసరికి గవర్నర్ జనరల్ కు లేఖ రాశా. 'అతనెవరో తెలుసుకుంటాం' అని తిరుగు సమాధానం పంపారు తప్ప ఏ చర్యా తీసుకోలేదు. నా నిస్సహాయ స్థితికి బాధేసింది. దాదాపు ఆరునెలలపాటు తిండీ, నిద్రా మరచి జీవచ్ఛవంలా బతికా. ఏడ్చీ ఏడ్చీ కళ్ళల్లో నీళ్ళు ఇంకిపోయాయి. రోజులు గడిచే కొద్దీ నాకు నేను సర్ది చెప్పుకోవడం మొదలుపెట్టా. అటకెక్కిన పుస్తకాలు బయటకు తీశా. చదువు గురించి తప్ప మరో ఆలోచన చేయదల్చుకోలేదు. కానీ నేను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలిచింది. భర్త మోసం చేయడంతో పుట్టింటికి తిరిగొచ్చిన కూతుర్ని ఆదరించడం తమ బాధ్యతని అమ్మానాన్నలు అనుకున్నా మా వదిన మాత్రం అలా అనుకోలేకపోయింది. నా వల్ల వాళ్ళ డబ్బు ఖర్చయిపోతోందని సాధించేది. ఇరుగుపొరుగు వాళ్లూ రకరకాలుగా మాట్లాడేవారు. ఎంత పట్టించుకోవద్దనుకున్నా ఏదో ఒక సందర్భంలో ఆ మాటలు మనసును నలిపేసేవి. ఆత్మాభిమానం చంపుకుని అలా పుట్టింట్లో ఉండటం సరికాదనిపించింది.

**నాలుగు ప్రయత్నాలుచేసి...**

2009లో మొదటిసారి యూపీఎస్ సీ ప్రవేశ పరీక్ష రాశా. ఉద్యోగం, ట్రైనింగ్ కోసం ప్రయాణాల వల్ల అంత మెరుగ్గా ప్రిపేర్ కాలేదనిపించింది. ఎంపికవుతానన్న నమ్మకం లేకపోయింది. అనుకున్నట్టుగానే అయింది కానీ నేను నిరుత్సాహపడలేదు. అదొక అనుభవం అనుకున్నా. రెండోసారి మాత్రం పట్టుదలతో రాశా. ర్యాంకు వస్తుందని ఆశపడ్డా. కానీ మళ్ళీ నిరాశ తప్పలేదు. చాలా బాధనిపించింది. పైగా నా గురించి తెలిసిన వాళ్లు ఫలితాలొచ్చిన ప్రతిసారీ 'ఐఏఎస్ అంటే అంత ఈజీనా... నీకు ఎప్పుడు రావాలీ...' అంటూ హేళనగా



కోమల్ గనత్ర

మాట్లాడేవారు. ఆ మాటలకి బదులు చెప్పి తీరాలని 2011లో మూడోసారి మరింత కష్టపడి పరీక్ష రాసినా ర్యాంకు రాలేదు. ఫలితాన్ని అంత తేలిగ్గా జీర్ణించుకోలేకపోయా. అమ్మ ఒళ్లో తల పెట్టుకుని ఏడవాలనిపించింది. కానీ, ఓడిపోయి కన్నీళ్లతో ఆ గుమ్మం తొక్కి నలుగురిలో పలచన కాకూడదని నన్ను నేనే సముదాయించుకున్నా. చివరి ప్రయత్నంగా మరొక్కసారి పరీక్ష రాసి అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నా. మూడు ప్రయత్నాల్లో చేసిన తప్పులేంటో విశ్లేషించుకున్నా. ప్రిపరేషన్ పరంగా బలాలూ, బలహీనతల్ని జాబితాగా రాసుకున్నా. బలాలు మరింత పెంచుకుంటూ బలహీనతల్ని తగ్గించుకునే ప్రయత్నం చేశా. కేవలం రెండు గంటలు మాత్రమే నిద్రపోయేదాన్ని. కొన్నిసార్లు ఆ కాస్త నిద్ర కూడా పట్టేది కాదు. పరీక్షకు పూర్తిస్థాయిలో సిద్ధం కావడానికి ఒక యుద్ధమే చేశా. 2012లో పరీక్ష రాశా. ఈసారి అంచనా తప్పలేదు. 591వ ర్యాంకు వచ్చింది. ఐదేళ్ళపాటు నేను పడిన కష్టం గుర్తొచ్చి కన్నీళ్ళు ఓ పట్టాన ఆగలేదు.

**ఐదేళ్లుఇంటి ముఖంచూడలేదు!**

పరీక్షలు తప్పితే... ప్రేమలో విఫలమైతే... కాపురంలో మనస్పర్థలొస్తే...ఆత్మహత్యే పరిష్కారమనుకుంటారు చాలామంది. ఒక్క కారణం చూపి ప్రాణం తీసుకోవడానికి సిద్ధపడతారు కానీ, ధైర్యంగా బతికి చూపడానికి వందల దారులుంటాయని మర్చిపోతారు. కోమల్ గనత్ర మాత్రం అలా చేయలేదు. కష్టాలు దాటుకుని సివిల్స్ ర్యాంకు సాధించి గృహహింస బాధితురాలనే ముద్ర చెరిపేసుకుని ఐఏఎస్ అధికారిగా కొత్త జీవితం మొదలుపెట్టిన కోమల్ ఎందరికో ఆదర్శం.

నాకు రోజుకి కనీసం ఓ ఇరవై ఫోన్ కాల్స్ వస్తుంటాయి. వాటిలో 'మా కాలేజీకి లేదా స్కూల్ కి మోటివేషనల్ స్పీకరుగా వచ్చి మీ జీవితపాఠం చెబుతారా' అని అడిగే కాల్స్ పదైనా ఉంటాయి. సమయం కుదిరితే తప్పకుండా వెళ్లి నా గురించి చెప్తొస్తుంటా. ఇలా రోజూ నాకు ఫోన్లు రావడానికి కారణం నేను ఆరేడు నెలల క్రితం 'జోష్ టాక్స్'అనే యూట్యూబ్ ఛానల్ లో మాట్లాడటమే. అది చూసి వివిధ పత్రికలు నా గురించి రాశాయి. ఫలితమే– పలు విద్యాసంస్థలూ సివిల్స్ కోచింగ్ సెంటర్లూ మోటివేషనల్ స్పీకరుగా నన్ను ఆహ్వానించడం. ఈ మధ్యనే గాంధీనగర్ , బొంబే ఐఐటీల నుంచీ పిలుపొచ్చింది. త్వరలోనే ఆ విద్యార్థులకీ నా గురించి చెప్పబోతున్నా....

### ర్యాంకు ఆత్మవిశ్వాసాన్నిచ్చింది...

అమ్మానాన్నా ఇంటికి రమ్మన్నారుగానీ నేను అట్నుంచి అటే ముస్సోరీ శిక్షణ కేంద్రానికి వెళ్లా. ఆ శిక్షణ పూర్తిచేసుకున్నాకే– ఐదేళ్ల తర్వాత– అమ్మావాళ్లింటికి వెళ్లా. నా గురించి తెలిసి మా ఊళ్లో వాళ్లంతా వచ్చారు. ఒకప్పుడు విమర్శించిన వారే మా పిల్లలకి నువ్వే ఆదర్శమంటూ తెగ మెచ్చుకున్నారు. అప్పటి వరకూ భర్త వదిలేసిన మహిళగా బయటకు రావాలంటే ఏదోలా అనిపించేది. సివిల్స్ సాధించాక అలాంటి ఆలోచనలన్నీ పోయాయి. అందరూ గౌరవంగా చూస్తున్నారు. శిక్షణ అయ్యాక దిల్లీలో డీఆర్ డీవో(డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్)లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకున్నా. ప్రస్తుతం డీఆర్ డీవో డైరెక్టర్ హెూదాలో ఉన్నా. ఈ ఆరేళ్లలో అమ్మానాన్నల అప్పులన్నీ తీర్చా. అన్నయ్య మంచి ఉద్యోగంలో స్థిరపడేలా చూశా. కుటుంబమంతటినీ విమానంలో దేశవిదేశాలన్నీ తిప్పా. అంతేకాదు సివిల్స్ సాధించాక మా అత్తింటి వాళ్లు రాజ్ కోట్ వచ్చారని తెలిసి అక్కడికి వెళ్లా. 'జరిగిందేదో జరిగిపోయింది మమ్మల్ని క్షమించు' అంటూ మా అత్తగారు నా కాళ్లు పట్టుకున్నంత పనిచేసింది. నాకు మాత్రం వాళ్లని వదిలిపెట్టాలనిపించలేదు. కానీ మా నాన్న 'గౌరవమైన హెూదాలో ఉన్నావు. కేసులూ, గొడవలని మనసు పాడుచేసుకోకు. విడాకులిచ్చెయ్ ' అని చెప్పారు. అలానే చేశా. నాలుగేళ్ల క్రితం ఓ ఉన్నతస్థాయి వ్యక్తి నన్ను ఏరి కోరి పెళ్లాడాడు. చిన్న సమస్యలకే ప్రాణాలు తీసుకోవాలని ఆలోచించే వారికి నేను చెప్పేది ఒక్కటే– నన్నూ నేను పడిన కష్టాల్నీ సాధించిన విజయాల్నీ ఒక్కసారి గుర్తు తెచ్చుకోమనీ, ధైర్యంగా అడుగు ముందుకు వేయమనీ...

## బీజేపీలో చేరనున్న మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు



**రాజధాని వార్తలు, అమరావతి :** మాజీ ముఖ్యమంత్రి, 1980 దశకంలో ఏపీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నాదెండ్ల భాస్కరరావు నేడు బీజేపీలో చేరనున్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో ఆయన బీజేపీ పార్టీలో చేరనున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయినట్టు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. కాగా, గుంటూరు జిల్లా దోనేపూడిలో 1935 జూన్ 23న జన్మించిన నాదెండ్ల, 1978లో తొలిసారిగా కాంగ్రెస్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1983లో ఎన్టీఆర్ టీడీపీని పెట్టినప్పుడు, ఆయనతో కలిసి నడిచిన నాదెండ్ల, ఆ మరుసటి సంవత్సరం ఎన్టీఆర్ ను పీఠం నుంచి దింపేసి, ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1984 ఆగస్టు 16 నుంచి సెప్టెంబరు 16 వరకు, ఆయన సీఎంగా ఉన్నారు. ఆపై పదవి దిగిన తరువాత, 1998లో తిరిగి కాంగ్రెస్ పార్టీ నుంచి ఖమ్మం ఎంపీగా విజయం సాధించారు. ఆ తరువాత దాదాపు రెండు దశాబ్దాల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్న నాదెండ్ల, తాజాగా బీజేపీలో చేరాలని నిర్ణయించుకోవడం గమనార్హం. ఇదిలావుండగా, ఆయన కుమారుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్పీకర్ గా పనిచేసిన, నాదెండ్ల మనోహర్, ప్రస్తుతం జనసేనలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

## క్రమశిక్షణ గల విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

### ఎస్ఆర్ఎం ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్


SRM UNIVERSITY — AP, Amaravati



**రాజధాని వార్తలు, అమరావతి :** క్రమ శిక్షణ గల విద్యతోనే విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్ పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరిన నూతన విద్యార్థులంతా ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలని సూచించారు. యూనివర్సిటీ ఆవరణలో 2019–20 విద్యా సంవత్సరం విద్యార్థులతో ప్రెసిడెంట్ సత్యనారాయణన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని సదుపాయాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీని అమరావతిలో నెలకొల్పడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీలతో సమానంగా విద్యాబోధన సాగించేందుకు వీలుగా నిష్ణాతులైన ఫ్యాకల్టీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించడం వల్ల పేరున్న కంపెనీల్లో ఉన్నత ఉద్యోగాలు పొందే వీలుందన్నారు. 500 కంపెనీలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాయని ప్రెసిడెంట్ సత్యనారాయణన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కొద్దిసేపు ముఖాముఖీ నిర్వహించారు. అమరావతి క్యాంపస్‌లో ఉన్న సమస్యలను అడిగి తెల్సుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ జంషెడ్ భరూడా, ప్రొ వైస్ ఛాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు, రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, అంతర్జాతీయ బాస్కెట్ బాల్ కోచ్ డాక్టర్ డీన్ బెకర్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ముఖ్య సలహాదారు డాక్టర్ కిరుబానందన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యేపై నాన్ బెయిలబుల్ వారెంట్!

### చెక్ లు బౌన్స్ కావడంతో కోర్టును ఆశ్రయించిన బాధితుడు విచారణకు రాకపోవడంతో వారెంట్ జారీ



**రాజధాని వార్తలు, అమరావతి :** పూతలపట్టు ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఎంఎస్ బాబుపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. గతంలో ఆయనిచ్చిన ఓ చెక్ బౌన్స్ కాగా, ఈ కేసులో అరెస్ట్ వారెంట్ ను జారీ చేస్తూ, ఒంగోలు మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ బీ వాణిశ్రీ నిర్ణయం తీసుకున్నారు. ఒంగోలు పట్టణానికే చెందిన తిప్పారెడ్డి మోహన్ రెడ్డి అనే వ్యక్తి వద్ద 2009లో రూ. 8 లక్షలు ఓ మారు, రూ. 9 లక్షలు మరోమారు అప్పుగా తీసుకున్న ఎంఎస్ బాబు, దాన్ని చెల్లించే నిమిత్తం 2010లో చెక్కులిచ్చారు. అవి బ్యాంకులో బౌన్స్ కావడంతో మోహన రెడ్డి కోర్టును ఆశ్రయించారు. గతంలో ఇదే కేసులో ఎంఎస్ బాబు కోర్టుకు హాజరు కాకపోగా, నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. గడచిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన కోర్టుకు హాజరై వారెంట్ ను రీకాల్ చేయించుకున్నారు. అప్పటి నుంచి ఆయన మరోమారు కోర్టుకు హాజరు కాకపోవడంతో మరోసారి వారెంట్ జారీ అయింది.

## ప్రభుత్వ పాఠశాలలో బూట్ల పంపిణీ



**రాజధాని వార్తలు, అమరావతి :** రాయపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మైన్) నందు విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వంచే పంపిణీ చేయబడుతున్న ఉచిత బూట్లు ప్రతి విద్యార్థికి ఒక జత బూటు, రెండు జతల సాక్సులు మొత్తం 43 మంది బాలురకు, 53 మంది బాలికలకు మొత్తం 96 పంపిణీ చేయడం జరిగినది. ప్రతి విద్యార్థికి ఒక జత ఉచిత సమదుస్తులు పంపిణీ చేయడం జరిగినది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి సుబ్బారావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## రాజధాని క్లాసిఫైడ్స్

ప్రకటనలకు సంప్రదించండి
9440662699

### షాప్స్

తుళ్ళూరు
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

తుళ్ళూరు
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

తుళ్ళూరు
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

కొత్తపల్లి రామయ్య చారిటబుల్ ట్రస్ట్
నూతక్కి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
సెల్ : 9182155644

అరుణోదయ
హెచ్.పి.గ్యాస్ ఏజన్సీ
హుస్సేన్ కట్ట వద్ద,
పాత మంగళగిరి,
9848111905

గుంటూరు
న్యూసిటి లింబ్ సెంటర్
ఫోన్ : 9951066705

**ఇల్లు అమ్మ కం**
గుంటూరు నగరంలోని బొంగరాల బీడు ఏరియా లోని స్వాతి పేట, హౌస్ నెంబర్ : 7-6-132, గుంటూరులో.....140 చదరపు గజాల విస్తీర్ణంలోని రెండు రేకుల ఇళ్లు అమ్మ కానికి కలవు. సంప్రదించండి ...99856 58208

తుళ్ళూరు
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

రాయపూడి
చంద్రిక ట్రేడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

రాయపూడి
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

రాయపూడి
శివ గంగా వాటర్
ఫోన్ : 9618965739

రాయపూడి
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

వెలగపూడి
సాయి గణేష్ ట్రేడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

రాయపూడి
గోపి గోపిక రెడీమెడ్ గార్మెంట్స్
ఫోన్ : 97031 20890

మంగళగిరి
శ్రీ పూజిత హెయిర్ అండ్ బ్యూటీ
ఫోన్ : 799301511

మంగళగిరి
శ్రీదుర్గా డిజైనర్స్ (లేడీస్ టైలర్స్)
ఫోన్ : 9959308664

విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘంలిమిటెడ్
ఫోన్ : 0866-2452129

విజయవాడ
స్టార్స్ ఆటోమొబైల్స్
ఫోన్ : 9848518117

రాయపూడి
చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్
ఫోన్ : 08645-244266

**సాగర్ బోర్ వెల్స్**
సరసమైన ధరలకు మీరు మేచ్చే విధంగా మీ నీటి అవసరాలను తీచ్చేందుకు 4 3/4, 6 1/2, రొటరీ, రిగ్గ్ బోర్లు వేయబడును
ప్రొ॥ మల్లవరపు రమేష్ బాబు
మంగళగిరి
7981075683, 9652246869

### హోటల్స్

రాయపూడి
కాకతీయ పుడ్ కోర్ట్
ఫోన్ : 9848021898

మల్కాపురం
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ : 90329 58580

రాయపూడి
వేణుగోపాల రెడిమేడ్స్ ఫాన్సీ & హెూమ్ నీడ్స్
ఫోన్ : 98483 83650

రాయపూడి
శ్రీ వేంకటేశ్వర ఫుడ్స్
రుచికరమైన భోజనం
ఫోన్ : 76759 70341

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

### హస్పటల్స్

విజయవాడ
నవీన డెంటల్ & ఇంప్లాంట్ కేర్
7893187172

విజయవాడ
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ.ఎన్.టి
డా॥ రెహమాన్
ఫోన్:0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

తుళ్ళూరు
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ స్టోర్స్
ఫోన్ : 9849216110

మందడం
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
ఫోన్ : 8008685824

రాజధాని వార్తలు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల పుస్తకం రానుంది.
-9440662699

చినకాకాని
ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్
ఫోన్ : 08645-230101

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

### యూనివర్సిటీ

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

ఐనవోలు
విఐటీ యూనవర్సిటీ
ఫోన్ : 0863 2370444

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
- మేనేజర్


## కపిల్ దేవ్‌గా రణ్‌వీర్ సింగ్..

### ప్రథమ ప్రపంచ క్రికెట్ కప్‌పై సినిమా



**ముంబై :** ప్రస్తుతం దేశవ్యాప్తంగా బయోపిక్‌ల హవా నడుస్తోంది. అందులో స్పోర్ట్స్ స్టార్స్ మీద తెరకెక్కిన సినిమాలు బాలీవుడ్‌లో నయా హిస్టరీని క్రియేట్ చేసాయి. ఈ రూట్‌లోనే తెరకెక్కిన 'మేరికామ్', 'భాగ్ మిల్కా భాగ్', 'పాన్ సింగ్ తోమర్' వంటి సినిమాలు బాలీవుడ్‌లో మంచి సక్సెస్ సాధించాయి. ఆ తర్వాత బీటౌన్ ఫిల్మ్ మేకర్స్ క్రికెటర్స్ జీవితాలపై సినిమాలు తీయడం ప్రారంభించారు. ముందుగా భారత మాజీ కెప్టెన్ అజారుద్దీన్ జీవితంపై 'అజ్హర్' మూవీని తెరకెక్కించారు. ఈమూవీ అనుకున్నంత రేంజ్‌లో సక్సెస్ కాలేదు. ఆ తర్వాత తాజా మాజీ కెప్టెన్ ఎమ్.ఎస్.ధోని లైఫ్‌పై తెరకెక్కించిన 'ఎమ్.ఎస్.ధోని..అన్‌టోల్డ్ కహాని' బాలీవుడ్‌లో మంచి విజయాన్నే అందుకుంది. ఆ తర్వాత మనదేశంలో ఆటగాడిగా తొలి భారతరత్నం అందుకున్న భారత మాజీ క్రికెట్ కెప్టెన్ సచిన్ టెండూల్కర్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'సచిన్' మూవీ విమర్శకుల ప్రశంసలు అందుకున్నది. డాక్యుమెంటరీ తరహాలో కమర్షియల్‌గా విజయాన్ని మాత్రం నమోదు చేయలేదు. ఇపుడు 1983లో భారతదేశానికి క్రికెట్‌లో తొలి ప్రపంచ కప్‌ను తీసుకొచ్చిన ఆల్‌రౌండర్ కెప్టెన్ కపిల్ దేవ్ జీవితంపై ప్రముఖ దర్శకుడు కబీర్ ఖాన్ '83' ది ఫిల్మ్ అనే మూవీని తెరకెక్కిస్తున్నారు.

## జిల్లా రిజిస్ట్రార్ల బదిలీలు

**రాజధాని వార్తలు, అమరావతి :** సబ్ రిజిస్ట్రార్ల బదిలీల్లో పాటించిన నూతన ఒరవడినే జిల్లా రిజిస్ట్రార్ల నియామకంలోను ప్రభుత్వం పాటించింది. రాష్ట్రంలో కీలకంగా ఉన్న, అధిక ఆదాయం ఇచ్చే జిల్లాల్లో ఇప్పుడే శిక్షణ పూర్తిచేసుకున్న యువ అధికారులను నియమించేలా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి పిల్లి సుభాశ్‌చంద్రబోస్ నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు పలు జిల్లాల రిజిస్ట్రార్లను బదిలీ చేస్తూ ఉత్వర్వులు జారీచేశారు. రిజిస్ట్రేషన్ల శాఖలో అత్యధిక ఆదాయం వచ్చే జిల్లాలు విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, విజయవాడ(తూర్పు), విజయవాడ(పశ్చి మ), గుంటూరు. ఈ జిల్లాల రిజిస్ట్రార్లుగా తాజాగా శిక్షణ పూర్తిచేసుకున్నవారిని నియమించారు. విశాఖపట్నం డీఆర్‌గా కె.మన్మధరావు, విజయవాడ(తూర్పు)కు జి.సాయితేజ, విజయవాడ (పశ్చిమ)కు జయలక్ష్మి, కాకినాడకు నాగలింగేశ్వర్ రావు, గుంటూరుకు ఎస్.రామ్‌కుమార్, రాజమండ్రికి బి.శ్రీనివాసులును డీఆర్‌లుగా నియమించారు. కాగా, ఇప్పటివరకు విజయవాడ డీఆర్‌గా ఉన్న జి.శ్రీనివాసరావును డీఆర్(ఆడిట్)గా బదిలీ చేశారు. ఏలూరు ఆడిట్ డీఆర్‌గా రామలక్ష్మి పట్నాయక్, నరసరావుపేట డీఆర్(ఆడిట్)గా ఎన్.మాధవి, నెల్లూరు డీఆర్‌గా మునిశంకరయ్య, గూడూరు డీఆర్ గా సి.గంగిరెడ్డి, ఒంగోలు డీఆర్‌గా బాలస్వామి, ప్రొద్దుటూరు డీఆర్‌గా ఎల్.వెంకటేశ్వర్లు, చిత్తూరు డీఆర్(ఆడిట్)గా వీఎసఆర్ ప్రసాద్, అనంతపు రం డీఆర్(ఆడిట్)గా అబ్రహం, చిత్తూరు డీఆర్‌గా జీవీ మురళీకృష్ణ, భీమవరం డీఆర్‌గా జానకి దేవి, విజయనగరం డీఆర్‌గా బాలకృష్ణ, మార్కాపురం డీఆర్‌గా పూర్ణచంద్, నంద్యాల డీఆర్‌గా ఉషారాణి, కాకినాడ డీఆర్(ఆడిట్)గా ఆనందరావు, కర్నూలు డీఆర్(ఆడిట్)గా ఎస్.ఆంజనేయులు నాయక్‌లను నియమించారు. కాగా, రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీలను కూడా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

### ఆదాయం ఎక్కువున్న జిల్లాల్లో డీఆర్‌లుగా యువ అధికారులు

# మేమంతా నీ వెంటే..

## మోడీ కుట్ర విప్పిన సాహసి సంజీవ్ భట్‌కు విశ్రాంత సివిల్ సర్వీస్ అధికారి లేఖ



సంజీవ్ భట్.. ఇప్పటికే నువ్వు తొమ్మిది నెలలు జైలులో గడిపావు. ఆ కాలం ఎంత ఇబ్బందికరమైనదైనా అప్పుడు నీకు ఒక ఆశ ఉండి ఉంటుంది. ఏదో ఒక కోర్టు అది జిల్లా సెషన్స్ కోర్టు గాని, లేదా అహ్మదాబాద్‌లో, ఢిల్లీలో ఉన్న అత్యున్నత కోర్టులలో ఏదో ఒకటి గాని న్యాయం చేస్తుందని,అందుకు బదులుగా, జామ్ నగర్ జిల్లా సెషన్స్ కోర్టు నీకు 30 సంవత్సరాల జైలు శిక్ష విధించడం గొడ్డలిపెట్టులాతోచి ఉండవచ్చు. అయితే నువ్వు ధైర్యం, స్థిరనిశ్చయం నిండిన యోధుడివని నాకు తెలుసు. నువ్వు న్యాయం కోసం, నీ అమాయకత్వాన్ని రుజువు చేసుకోవడం కోసం, ఒకానొక రోజున స్వేచ్ఛగా విడుదల కావడం కోసం పోరాడుతూనే ఉంటావు...

**ఇబ్బందికరమైన, హింసాత్మకమైన నీ చెరసాల కొట్టులో ఏకాకిగా ఒంటరి క్షణాలు అనుభవిస్తున్న నీకు నేనొకటి చెప్పదలచాను. జీవితంలోకెల్లా కఠినమైన పోరాటాన్ని నువ్వు సాగిస్తున్నప్పుడు దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ ఎందరెందరో నీతోనే ఉన్నారు. నీకు సంఘీభావం ప్రకటిస్తున్నారు. మాకు నువ్వు అమాయకుడివనే విశ్వాసం ఉంది. ఈ దేశంలోకెల్లా శక్తిమంతుడైన మనిషికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పే అపూర్వ సాహసం ప్రదర్శించినందుకు మాత్రమే నీ మీద ఈ వేధింపు జరుగుతున్నదని మాకు తెలుసు. 2002లో జరిగిన, స్వతంత్ర భారత చరిత్రలోకెల్లా అత్యంత దారుణమైన, క్రూరమైన మారణకాండలో ఆ మనిషి పాత్ర ఉన్నదనే నిజాన్ని నువ్వు చెప్పదలిచావు గనుకనే ఈ వేధింపు.**


నీకు ఇప్పుడు జరుగుతున్న అన్యాయానికి కారణం ఆ మనిషికీ, దేశంలో ఇప్పుడు అత్యంత శక్తిమంతుడైన రెండో మనిషికీ ఉన్న మితిమీరిన అహంకారపు పర్యవసానమేనని తేటతెల్లమవుతోంది. ఒక సాహసికుడైన, మడమ తిప్పని యోధుడి మీద చౌకబారు ప్రతీకారం తీసుకోవడానికి వాళ్లు రాజ్యాధికారాన్ని వాడుకుంటున్నారు. దేశంలో నీలా ఉన్న మరొక నిజాయతీపరుడు నాకు గుర్తు రావడం లేదు. అత్యున్నత అధికారాన్ని ఆక్రమించినవారికి వ్యతిరేకంగా గొంతెత్తిన కాపలాదారుగా ఒక సీనియర్ అధికారి ఉన్న ఉదాహరణ లేదు. అలాగే రానున్న మూడు దశాబ్దాలు జైలులో గడపాలని నీ వంటి శిక్ష పొందిన అధికారి ఉదాహరణ కూడా లేదు.

**నీకు ఇటువంటి శిక్ష విధించడం దేశంలో న్యాయవ్యవస్థ నిర్మాణాలు తమ సమగ్రతనూ, స్వాతంత్ర్యాన్నీ కోల్పోయి, కుప్పకూలిపోయాయనడానికి దర్పణం. దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాలు, అధికారిక మానవహక్కుల సంస్థలు అన్నీ ధ్వంసమయ్యాయి. చివరికి ఖాకీ దుస్తులలో ఉన్న నీ సోదరులు, సోదరీమణులు కూడా నీ శిక్ష తర్వాత మౌనం వహించి నిన్ను వదిలేశారు.**

ఈ శిక్షపై ప్రచారసాధనాలలో పెద్ద ఎత్తున వ్యతిరేకత, విమర్శ రాలేదంటే రాజ్యాధికారాన్ని ఇంత బహిరంగంగా, ఉద్దేశపూర్వకంగా దుర్వినియోగం చేస్తుంటే ప్రచారసాధనాలు ఆగ్రహంతో నిరసన వ్యక్తీకరించడానికి సిద్ధంగా లేవని అర్థం.

రాజ్యాంగబద్ధ సంస్థ అయిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్ సి)తో సహా రాజ్యవ్యవస్థలన్నిటి విధ్వంసం కూడా నీ శిక్ష సందర్భంలో మరొకసారి బైటపడింది. సివిల్ సర్వీస్ అధికారుల స్వాతంత్ర్యాన్ని రక్షించడానికి రాజ్యాంగం 315 అధికరణం ప్రకారం ఏర్పడిన యుపిఎస్ సి 2015లో నిన్ను సర్వీస్ నుంచి తొలగించినప్పుడు పిరికిగా మౌనంగా వహించింది. అప్పుడు స్క్రోల్‌లో రాసిన వ్యాసంలో నేను నా అంతృప్తిని వ్యక్తం చేశాను. నిన్ను తొలగించడానికి వారు చూపినది నువ్వు కొద్ది రోజుల పాటు అనధికారికంగా సెలవు తీసుకున్నావనే అతి స్వల్పం కారణం.

కాని ఒక అధికారిని తొలగించడమనే శిక్ష అత్యంత తీవ్రమైన పాలనా చర్య. అది అరుదైనవాటిలోకెల్లా అరుదైన సందర్భంలోనే తీసుకోవాలి. ప్రభుత్వాధికారులు అతి తీవ్రమైన నేరాలు చేసినప్పుడు మాత్రమే తీసుకోవాలి. కాని యుపిఎస్‌సి ఆ ఉత్తర్వులు జారీ చేసింది. కనీసం నీకు నీ వాదన వినిపించుకోవడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. నాకు తెలిసి ఎందరో ఐఎ ఎస్ అధికారాలు చెప్పాపెట్టకుండా సంవత్సరాల తరబడి అనధికారిక సెలవులు తీసుకున్నారు. ఆ సమయంలో విదేశాలలోనో, ప్రైవేట్ కంపెనీలలోనో ఉద్యోగాలు కూడా చేశారు. కాని వారి మీద, తొలగింపు కాదు సరిగదా, కనీస చర్యలు కూడా తీసుకోలేదని నేనా వ్యాసంలో రాశాను.



నీ సెలవు అనధికారికమైనది కాదని నువ్వు ఖండించావు గాని, ఒకవేళ అది అనధికారికమైనదే అనుకున్నా, 'అటువంటి అనుచిత ప్రవర్తనకు సకారణమైన, ఉచితమైన శిక్ష ఒక లిఖితపూర్వక అసంతృప్తి ప్రకటనా లేఖ తోనో, జీతం లేని సెలవుగా పరిగణించడం తోనో సరిపోయి ఉండేది' అని నేనప్పుడు రాశాను.

ఆ 'అనధికార సెలవు' రోజుల్లో నువ్వు ఏం చేశావనేది చూస్తే సులభంగా విడిపోతుంది. **ఆ రోజుల్లో నువ్వు, ఇండియన్ పోలీస్ సర్వీస్‌కు చెందిన గుజరాత్ కాడర్ అధికారిగా, ధైర్యంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా సాక్ష్యం ఇస్తున్నావు. మోడీకి జనహననపు మారణకాండతో సంబంధం ఉన్నదని చూపుతున్నావు. నువ్వు ఆ సాక్ష్యాన్ని సుప్రీం కోర్టు నియమించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) ముందు, సుప్రీం కోర్టుకు సహాయకుడుగా వ్యవహరిస్తున్న రాజు రమచంద్రన్ ముందు ఇచ్చావు.(ఆ తర్వాత ఆ సాక్ష్యమే లిఖితనూర్వక అఫిడవిట్‌గా సుప్రీం కోర్టుకు చేరింది).** వారు అప్పుడు మాజీ పార్లమెంటు సభ్యుడు ఎహ్సాన్ జాఫ్రీ భార్య జకియా జాఫ్రీ ఆరోపణలపై విచారిస్తున్నారు. ఎహ్సాన్ జాఫ్రీని, ఆయనతో పాటు మరొక 70 మందిని అహ్మదాబాద్‌లో గుల్బర్గ్ సొసైటీలో, 2002లో అత్యంత దారుణంగా చంపారు. ప్రాణాలనూ ఆస్తులనూ కాపాడడంలో "ఉద్దేశపూర్వకంగానే, తెలిసితెలిసీ వైఫల్యం చెందారు" అనే కారణంతో నరేంద్ర మోడీ ఈ హత్యాకాండలో మొదటి ముద్దాయి అని ఆమె ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రిగా నరేంద్రమోడీ తన రాజ్యాంగబద్ధ విధులను నిర్వహించడంలో విఫలమయ్యారని ఆమె అన్నారు.

నీకు ఇటువంటి శిక్ష విధించడం దేశంలో న్యాయవ్యవస్థ నిర్మాణాలు తమ సమగ్రతనూ, స్వాతంత్ర్యాన్నీ కోల్పోయి, కుప్పకూలిపోయాయనడానికి దర్పణం. దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాలు, అధికారిక మానవహక్కుల సంస్థలు అన్నీ ధ్వంసమయ్యాయి. చివరికి ఖాకీ దుస్తులలో ఉన్న నీ సోదరులు, సోదరీమణులు కూడా నీ శిక్ష తర్వాత మౌనం వహించి నిన్ను వదిలేశారు.

నిన్ను ఉద్యోగం నుంచి తొలగించడం అసాధారణమూ దిగ్భ్రాంతికరమూ... కాని ఇక అంతకంటే దారుణం చేయలేరని మేమప్పుడు అనుకున్నాం. నిన్ను జీవితాంతం జైలులో గడిపేలా చేసేదాకా వాళ్ల పగ చల్లారదని మేం ఊహించలేకపోయాం.స్వతంత్ర భారత చరిత్రలో అత్యంత కీలకమైన మతోన్మాద హింసా మారణకాండ నేరానికి సంబంధించిన కేసులో నీ సాక్ష్యం ఎంత బలమైనదో, నేరస్తులను ఎంత భయపెడుతున్నదో నీకు వేసిన శిక్షే చెప్పకనే చెపుతున్నది. నువ్వు వెల్లడించిన సాక్ష్యాధారాలు ఎంతో ప్రమాదకరమైనవి. ఈ శిక్ష నీ ఒక్కడికి మాత్రమే హెచ్చరిక కాదు, **ఈ దేశంలో శక్తిమంతులైన మనుషులకు, ఎదురుచెప్పే సాహసం చేసేవాళ్లందరికీ ఇది ఒక హెచ్చరిక, ఒక సీనియర్ పోలీస్ అధికారికే ఈ గతి పడితే, ఒక సాధారణ పౌరుడికి ఏం రక్షణ ఉంటుంది?**

2002 ఫిబ్రవరి 27 రాత్రి పొద్దుపోయిన తర్వాత మోడీ నేతృత్వంలో జరిగిన అత్యంత వివాదాస్పద సమావేశంలో నీతోపాటు ఇతర పోలీసు అధికారులు కూడా పాల్గొన్నారు. కాని వాళ్లందరూ ఆ సమావేశానికి హాజరైనట్లు గుర్తు లేదన్నారు. లేదా, ఆ సమావేశంలో నువ్వు చెపుతున్నట్టుగా మోడీ ఆదేశాలు ఇచ్చిన సంగతి గుర్తు లేదన్నారు. లేదా ఆ సమావేశంలో నువ్వు ఉన్నట్టు గుర్తు లేదన్నారు. కాని నీ డ్రైవర్ చెప్పిన ప్రకారం, ఆ సమావేశానికి వెళ్లడానికి ముందు నీతో ఉన్న బిబిసి విలేకరి చెప్పిన ప్రకారం నువ్వు ఆ సమావేశంలో పాల్గొన్నావన్నది నిస్సందేహం.

ఆ సమావేశంలో అధికారులకు మోడీ ఇచ్చిన ఆదేశాల గురించి బైటపెడితే విస్ఫోటనం సంభవిస్తుందని నీకు తెలుసు. అయినా నువ్వు మాట్లాడదలచుకున్నావు. **"హిందువులలో తీవ్రమైన భావోద్వేగాలున్నాయని, అందువల్ల వారు తమ కోపం తీర్చుకోవడానికి అనుమతించడమే ఉచితమ"ని ఆ సమావేశంలో మోడీ అన్నాడని నువ్వు సిట్ ముందు, సుప్రీం కోర్టు ముందు చెప్పావు. ఈ హిందూ ఆగ్రహం అనబడేది సకారణమైన ప్రతిస్పందన అని మోడీ అప్పుడే తన బహిరంగ ప్రకటనల్లో కూడా అన్నాడు. అయోధ్యలో రామాలయ నిర్మాణంలో సహకరించడానికి వెళ్లి తిరిగివస్తూ రైలు బోగీలో గోధ్రాలో 58 మంది తగులబడిపోవడానికి ప్రతిస్పందన అది అని ఆయన అన్నాడు.**

ఆనాటి సమావేశంలో "ఎంతో కాలంగా గుజరాత్‌లో మతకల్లోలాలతో వ్యవహరించేటప్పుడు **గుజరాత్ పోలీసులు హిందువులకూ ముస్లింలకూ మధ్య సమతౌల్యం పాటించాలనే సూత్రాన్ని అనుసరిస్తున్నారని, ప్రస్తుతం మాత్రం ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలాంటే ముస్లింలకు గుణపాఠం చెప్పవలసిందే"నని అక్కడివారిని ముఖ్యమంత్రి మోడీ ఉద్బోధించాడని నువ్వు సుప్రీంకోర్టు ముందు చెప్పావు.** నీ ఆరోపణలను అంగీకరిస్తే, మోడీ మీద అతి తీవ్రమైన నేరారోపణలు చేయవలసి వచ్చింది. దేశంలో అత్యున్నత అధికార పీఠానికి అధిరోహించకుండా అది ఆటంకమయ్యేది.

సిట్‌కు అధినేతగా ఉండిన అధికారి ఆ తర్వాత మోడీ ప్రధానమంత్రిగా ఉండగానే ఒక అసాధారణ, గౌరవనీయ పదవికి ఎంపిక కావడం యాదృచ్ఛికం కాదు. ఆ పోలీసు అధికారికి పదవీ విరమణ తర్వాత విదేశంలో రాయబారి పదవి దక్కింది. మరొక పక్క నువ్వు యావజ్జీవితం జైలు శిక్షకు గురి అయ్యావు.

ఆ రోజుల్లో నువ్వు, ఇండియన్ పోలీస్ సర్వీస్‌కు చెందిన గుజరాత్ కాడర్ అధికారిగా, ధైర్యంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా సాక్ష్యం ఇస్తున్నావు. మోడీకి జనహననపు మారణకాండతో సంబంధం ఉన్నదని చూపుతున్నావు. నువ్వు ఆ సాక్ష్యాన్ని సుప్రీం కోర్టు నియమించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) ముందు, సుప్రీం కోర్టుకు సహాయకుడుగా వ్యవహరిస్తున్న రాజు రమచంద్రన్ ముందు ఇచ్చావు.( ఆ తర్వాత ఆ సాక్ష్యమే లిఖితనూర్వక అఫిడవిట్‌గా సుప్రీం కోర్టుకు చేరింది).

సిట్ లో ఉన్న నీ సహోద్యోగులు, ఐపిఎస్ అధికారులు, నీ ఆరోపణలను పూర్తిగా కొట్టివేశారు. నిన్ను అవిశ్వసనీయ సాక్షిగా ప్రకటించారు. అసలు ఆ సమావేశంలో నువ్వు పాల్గొననేలేదన్నారు. కాని, సుప్రీం కోర్టు సహాయకుడిగా పనిచేసిన రాజు రామచంద్రన్ నీ ఆరోపణలను సిట్ తోసివేయడాన్ని అంగీకరించలేదు. నువ్వు ఆ సమావేశంలో పాల్గొన్నావా లేదా అనేది నిజానికి న్యాయస్థానంలో తేల్చాలని, సమావేశంలో పాల్గొన్నామని చెప్పిన కొందరు అధికారుల సాక్ష్యాన్ని కూడా సిట్ తోసిపుచ్చింది. గనుక, నీ ఆరోపణలను కూడా పూర్తిగా కొట్టివేయడానికి తగిన సాక్ష్యాధారాలు లేవని అన్నారు. ఆయన సూచనను అంగీకరించి, నీ సాక్ష్యాన్ని న్యాయస్థానం ముందుకు తీసుకువచ్చి ఉంటే భారత చరిత్రతోపాటు నీ జీవితం కూడా మరొక రకంగా ఉండేది.

**సిట్‌కు అధినేతగా ఉండిన అధికారి ఆ తర్వాత మోడీ ప్రధానమంత్రిగా ఉండగానే ఒక అసాధారణ, గౌరవనీయ పదవికి ఎంపిక కావడం యాదృచ్ఛికం కాదు. ఆ పోలీసు అధికారికి పదవీ విరమణ తర్వాత విదేశంలో రాయబారి పదవి దక్కింది. మరొక పక్క నువ్వు యావజ్జీవితం జైలు శిక్షకు గురి అయ్యావు.**

ఆరోజు నీకు మద్దతుగా మాట్లాడుతున్నప్పుడు కొందరు నన్ను ప్రశ్నించారు. కస్టడీలో ఒక వ్యక్తి మరణించడానికి నీకు సంబంధం ఉందని న్యాయస్థానం నిర్ధారించిన తర్వాత, నిన్ను నేనెట్లా సమర్థిస్తానని వాళ్లు అడుగుతున్నారు. నేను సివిల్ సర్వీస్ అధికారిగా ఉన్నప్పుడూ, విరమణ బైట ఉన్నప్పుడూ కూడా కస్టడీ హింసనూ, చట్టవ్యతిరేక హత్యలనూ గట్టిగా వ్యతిరేకిస్తున్నాను. కాని, **టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన ఒక వార్త, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికల ప్రకారం గుజరాత్‌లో 2001 నుంచి 2016 వరకు 180 కస్టడీ మరణాలు సంభవించాయని, అన్ని మరణాలకుగాను ఒక్కరంటే ఒక్క పోలీసు అధికారికి కూడా శిక్ష పడలేదు.** కనుక నీ మీద చర్య సక్రమంగా జరిగిందని నేను అంగీకరించలేను.

ఆ కస్టడీ మరణాలన్నీ లేదా కనీసం వాటిలో చాలాభాగం దర్యాప్తు జరిగి ఉంటే, ఆ హత్యలకు కారకులైన చాలామంది పోలీసు అధికారులకు శిక్షలు పడి ఉంటే, ఇప్పుడు నీ మీద చర్యను కూడా నేను న్యాయమైనదని సమర్థించి ఉండేవాడిని. కాని, 30 ఏళ్ల క్రితం , కస్టడీ నుంచి విడుదల అయిన తొమ్మిది రోజుల తర్వాత మరణించిన ఒక వ్యక్తి విషయంలో నీకూ మరొక అధికారికీ శిక్ష పడడం నేను అంగీకరించలేను.

స్వతంత్ర భారతం చూసిన అత్యంత శక్తిమంతమైన నాయకుల్లో ఒకరిపై, క్షమాగుణం లేనిమరొకరిపై తీవ్ర ఆరోపణలు చేయడంలో నువ్వు చూపిన అద్భుతమైన సాహసానికి నిన్ను అభిమానించే వాళ్లెందరో ఉన్నారని తెలుసుకోవడం జైలులో నీ ఇబ్బందులనూ, వేదననూ ఎంతమాత్రం తగ్గించదు. నీ ముందున్న న్యాయ పోరాటం దీర్ఘకాలికమైనదనీ, అనిశ్చితమైనదనీ, ఎన్నెన్నో నిరాశలకూ, హృదయవేదనలకూ దారి తీసేదనీ నీకూ, భార్య శ్వేతకూ, నీ పిల్లలకూ తెలిసినట్టుగానే నాకు కూడా తెలుసు. కాని ధైర్యంగా నిలబడడానికి, తట్టుకోవడానికి, పోరాటం కొనసాగించడానికి, నువ్వు సత్యమనీ న్యాయమనీ విశ్వసించిన వాటికోసం దృఢంగా నిలబడడానికి కావలసిన శక్తీ, సహిష్ణుతా నీకున్నాయని నాకు తెలుసు. **అలాగే ఏదో ఒక రోజు నువ్వు స్వేచ్ఛగా బైటికి వస్తావనీ నాకు తెలుసు. శ్వేతతో, పిల్లలతో, మన దేశపు అసంఖ్యాక స్త్రీ పురుషులతో నేను కూడా ఆరోజు కోసం ఎదురుచూస్తున్నాను.**

(తెలుగుసేత : ఎన్ వేణుగోపాల్)

---



**కుటుంబం, బంధాలు, బంధుత్వాలతో జీవితాన్ని ఎలా గడపాలనే విషయాలను ఆలోచింప చేసే కోణంలో తెరకెక్కిన చిత్రం ఓ బేబీ. కొరియన్ చిత్రం మిస్ గ్రానీకి రీమేక్‌గా రూపొందింది. తనదైన పంథాలో నలుగురినీ కలుపుకుంటూ వెళ్తున్న సమంత నటించిన తాజా చిత్రం. గతంలో యుటర్న్ తరహా ఫీమేల్ ఓరియంటెడ్ సినిమా చేసిన సమంత ఈ సినిమాలో సీనియర్ నటి లక్ష్మిని కలుపుకుని ఈ రీమేక్ చేశారు. సరైన హిట్ కోసం ఎదురు చూస్తున్న నందినీ రెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. జగపతిబాబు, నాగశౌర్య, అడివి శేష్, నాగచైతన్య అతిథి పాత్రల్లో నటించిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందా? ఆలస్యమెందుకు? చదివేయండి.**

## 'ఓ బేబీ' రివ్యూ

సినిమా

### కథ

బేబీ (లక్ష్మి)కి చిన్నప్పటి నుంచీ పాటలు పాడాలనేది కోరిక. ఆమె తండ్రి అంగీకరించడు. దాంతో ఆమె తనకు ఇష్టమైన వ్యక్తి (అడవి శేష్)ను పెళ్లాడుతుంది. ఏడాది తిరగక ముందే ఆమె కడుపు పండుతుంది. మిలిటరీకి వెళ్లిన భర్త శవమై తిరిగి వస్తాడు. దాంతో తనకు తెలిసిన పనులు చేసుకుంటూ కొడుకు శేఖర్ (రావు రమేష్)ను చదివించి ప్రొఫెసర్ని చేస్తుంది. తల్లి మాటలు విని పెరిగిన అతను కూడా జీవితంలో స్థిరపడతాడు. తన కొడుకు పనిచేసే కాలేజీ క్యాంపస్‌లోనే బేబీ క్యాంటీన్ నడుపుతుంటుంది. చిన్ననాటి స్నేహితుడు చంటి (రాజేంద్రప్రసాద్) ఆమెకు తోడుంటాడు. చంటి మరదలు సులోచన (ఊర్వశి)కి, బేబీకి క్షణం పడదు. చంటి కుమార్తె అనసూయకు కూడా బేబీ మీద కాస్త ద్వేషమే. కడుపులో గ్యాస్, కాళ్లనొప్పులు, కీళ్ల నొప్పులతో ఓ వైపు బాధపడుతుంటుంది బేబీ. ఆమె యథాలాపంగా అనే మాటలు కూడా ఆమె కోడలు (ప్రగతి)ని ఇబ్బందిపెడుతాయి.

ఈ నేపథ్యంలో కోడలికి అనారోగ్యం చేస్తుంది. కుటుంబ సమస్యలతో ఇంటికి దూరమవుతుంది బేబీ. సరిగ్గా ఆ సమయంలోనే ఆమె ఓ ఫొటో స్టూడియోకు వెళ్తుంది. అక్కడ ఆమెకు ఓ స్వామీజీ (జగపతిబాబు) వినాయకుడి ప్రతిమను చేతిలో పెడతాడు. దాని వల్ల ఆమె జీవితంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకున్నాయి? కొత్త జీవితంలోకి వచ్చిన విక్రమ్ (నాగశౌర్య) ఆమెను ఎలా చూసుకున్నాడు? ఆమె వల్ల ఆమె మనవడు రాఖీకి జరిగిన లాభం ఏంటి? జీవితంలో ఆఖరికి బేబీ చేయాల్సి వచ్చిన త్యాగం ఏంటి? ఆమెకు యవ్వనం వచ్చాక స్వాతి రూపంలో ఉన్న జీవితం ఆనందాన్ని కలిగించిందా? లేకుంటే బేబీగానే బావుందనుకుంటుందా? వంటివన్నీ ఆసక్తికరం.

### సమీక్ష

కొన్ని చిత్రాలు కత్తిమీద సాములాగా అనిపిస్తాయి. ఏ ప్రాంతానికి తగ్గ ఎమోషన్స్ ఆ ప్రాంతంలో ఉంటాయి. కొన్ని చోట్ల నవ్వు తెప్పించే అంశాలు మరికొన్ని ప్రాంతాల వారికి పెద్దగా పట్టవు. రీమేక్ చేసేటప్పుడు యూనిట్ మొత్తం దృష్టి పెట్టాల్సిన అంశాలివి. కొరియన్ చిత్రం ఓ బేబీని రీమేక్ చేసేటప్పుడు కూడా చిత్ర యూనిట్ ఈ విషయాల మీద దృష్టి పెట్టింది. మనవైన ఆలోచనలు, భావోద్వేగాలతో డైలాగులు, స్క్రీన్‌ప్లేను రాసుకున్నారు. కాకపోతే మంత్రగాడు (జగపతిబాబు) వినాయకుడు బొమ్మ ఇవ్వడంతో వృద్ధాప్యం పోయి యవ్వనం రావడం అనేది ఫాంటసీ ఎలిమెంట్. దీన్ని కూడా కన్విన్సింగ్‌గా చెప్పగలిగారు నందిని రెడ్డి. మిథునంలోనే తన విశ్వరూపాన్ని చూపించిన లక్ష్మి ఈ సినిమాలో సునాయాసంగా బేబీ పాత్ర పోషించారు. కొడుకు పలకరింపే కరవైనప్పటికీ, ప్రజల్లో పరువుగా బతకాలనుకునే ఊర్వశి పాత్ర కూడా బావుంది. చంటి పాత్ర రాజేంద్రప్రసాద్ కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర.

ఆ నలుగురు, ఓనమాలు తరహాలో రాజేంద్రప్రసాద్ జీవితాంతం చెప్పుకోదగ్గ పాత్ర చంటి పాత్ర. ఈజ్‌తో నటించారు. లక్ష్మికి తగ్గట్టు ఆమె సన్నివేశాల్లోనూ, సమంతకు తగ్గట్టు సెకండాఫ్ సన్నివేశాల్లోనూ రాజేంద్రప్రసాద్ బాగా నటించారు. ఆయన కుమార్తెగా నటించిన సునయన కూడా చక్కగా నటించింది. సమంత గురించి ప్రత్యేకంగా మెన్షన్ చేయాల్సిందే. ఎమోషనల్ పాత్రలను పండించగలిగిన సమంత ఈ చిత్రంలో జీవితాన్ని మళ్లీ ఆస్వాదించే సన్నివేశాల్లో కామెడీని కూడా బాగా పండించారు. లక్ష్మి లాగా ఆమె నడిచే నడక, మేనరిజమ్స్ ఆకట్టుకుంటాయి. ఆమె భర్తగా అడివి శేష్ కనిపించిన రెండు మూడు సన్నివేశాల్లోనూ ఆకట్టుకున్నారు. జగపతిబాబుకు గెటప్స్ సూటయ్యాయి.

పెద్దవాళ్లు వెళ్తూ వెళ్తూ పిల్లల బాల్యాన్ని కూడా తమతో తీసుకెళ్తారని చెప్పే రావు రమేష్ డైలాగులు మెప్పిస్తాయి. క్లైమాక్స్ లో ఆయన మాట్లాడే తీరు, చేసిన నటన కంటతడి పెట్టిస్తుంది. అతిగా ప్రేమను కురిపించే అత్త ముందు సఫకేట్ అయ్యే కోడలి పాత్రకు ప్రగతి చక్కగా సూట్ అయింది. నాగశౌర్య తన పాత్రలో బాగా పెర్ఫార్మ్ చేశాడు. పాటలు ఇంకాస్త ఆకట్టుకునేలా ఉంటే బావుండేది. తల్లి ఫొటోకు దండ వేసిన తర్వాత రావు రమేష్ కూడా తన కుటుంబసభ్యులతో కలిసి పార్టీ అని అనడం ఎబ్బెట్టుగా అనిపిస్తుంది. ఒక వైపు తల్లి కనిపించలేదని అంటూనే, మరోవైపు ఆమె ఫొటోకు దండ వేయడం అనేది మింగుడుపడదు. ఆ సీన్ చూసినప్పుడు ఎడిటింగ్ లోపమేమోనని అనిపిస్తుంది. గోదావరి యాసతో చిన్మయి చెప్పిన డైలాగులు నవ్వు తెప్పించాయి. ఆర్ట్ వర్క్ కూడా బావుంది. చక్కటి కుటుంబ విలువలు, స్వచ్ఛమైన స్నేహం, కాపాడుకోవాల్సిన పరువు, పేగు బంధాలు... ఇలా అన్ని విషయాలనూ మిళితం చేసిన ఈ సినిమా కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

– బోస్

---

# పెట్రోల్, డీజిల్‌పై బాదుడు!

- ప్రత్యేక అదనపు ఎక్సైజ్ పన్ను రూపాయి పెంపు
- రోడ్లు, మౌలిక సదుపాయాల సెస్సు మరో రూపాయి



**న్యూఢిల్లీ :** పెట్రోల్, డీజిల్‌పై కేంద్రం మరోసారి బాదేసింది. ఎక్సైజ్ పన్నును అదనంగా మరో రూపాయి పెంచింది! రోడ్లు, మౌలిక సదుపాయాల సెస్సును ఇంకో రూపాయి పెంచింది! వెరసి, పెట్రోలు, డీజిల్‌లపై రెండేసి రూపాయల చొప్పున పెంచింది. దీనికి రాష్ట్ర పన్నులు అదనం. "క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గాయి. తద్వారా, పెట్రోలు, డీజిల్‌పై ఎక్సైజ్ పన్ను, సెస్సులను సమీక్షించే అవకాశం నాకు చిక్కింది. అందుకే, పెట్రోలు, డీజిల్‌లపై స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ, రోడ్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్‌ను ఒక్కో రూపాయి చొప్పున పెంచుతున్నాను" అని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీంతో, పెట్రోలు, డీజిల్ ధరలు భారీగా పెరగనున్నాయి. కేంద్రానికి ఏటా రూ.28 వేల కోట్ల అదనపు ఆదాయం రానుంది. రూపాయి ఎక్సైజ్ పన్ను, రూపాయి సెస్ పెంపుతో.. పెట్రోలుపై లీటరుకు రూ.19.98; డీజిల్‌పై రూ.15.83 చొప్పున కేంద్రం వసూలు చేయనుంది. వీటికి రాష్ట్ర పన్నులు అదనం. దాంతో, హైదరాబాద్‌లో పెట్రోలు ధర లీటరుకు రూ.2.66 పెరగగా, డీజిల్ లీటరుకు రూ.2.52 పెరిగింది. ప్రస్తుతం రూ.74.94గా ఉన్న పెట్రోలు రూ.77.6 కానుంది. డీజిల్ ధర రూ.70.06 నుంచి రూ.72.58 కానుంది. క్రూడాయిల్ దిగుమతిపై ఇప్పటి వరకూ కస్టమ్స్ డ్యూటీ లేదు. ఇప్పుడు టన్ను క్రూడాయిల్ దిగుమతిపై రూ.1 కస్టమ్స్ డ్యూటీ వేసింది. తద్వారా, ప్రభుత్వానికి రూ.22 కోట్ల అదనపు ఆదాయం రానుంది.

**ఐదేళ్లలో లక్షన్నర కోట్లకుపైగా..**

అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గితే కేంద్ర ప్రభుత్వం కూడా పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించేది. కానీ, క్రూడాయిల్ ధరలు తగ్గినా 2014 నుంచి కేంద్రం ఎక్సైజ్ పన్నును పెంచుతూ వస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరగడానికి ఇదే కారణం. ఆర్థిక శాఖ గణాంకాల ప్రకారమే.. పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు వేయడం ద్వారా 2013–14లో కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం కేవలం రూ.88,600 కోట్లు! కానీ, 2018–19 ఆర్థిక సంవత్సరానికి ఇది రూ.2 లక్షల కోట్లకు పెరిగింది. 2019–20 ఆర్థిక సంవత్సరంలో రూ.2.579 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. ఇంకా చెప్పాలంటే, 2014 నవంబరులో పెట్రోలుపై ఎక్సైజ్ పన్ను కేవలం రూ.9.20 మాత్రమే. అది ఇప్పుడు దాదాపు రూ.20కి చేరింది. ఇక, అప్పట్లో డీజిల్‌పై ఎక్సైజ్ పన్ను రూ.3.46 మాత్రమే. ఇది ఇప్పుడు రూ.15.83కి చేరింది. ఇంకా చెప్పాలంటే, మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రెండుసార్లు మాత్రమే ఎక్సైజ్ డ్యూటీ తగ్గించింది. కానీ, తొమ్మిదిసార్లు పెంచింది. తాజా పెంపు పదోసారి కానుంది.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com